www.citytimesnews.com

# సిటీ టైమ్స్

తెలుగు దినపత్రిక

Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad

సంపుటి - 26 | సంచిక -103 | హైదరాబాద్ | శనివారం | తేదీ:18.04.2026 | పేజీలు 10 | వెల రూ.3 | epaper.citytimesdaily.com

## శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ కుట్ర



2లో..

## పదేండ్లు అధికారంలో ఉండి ప్రజల మధ్య ఎందుకు పోలే?

- కేటీఆర్ పాదయాత్ర ఇప్పుడెందుకు?
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- అన్నివర్గాలకు అధికారం రావాలి
- ప్రజా సమస్యలను పరిష్కరించేది అధికార పార్టీనే

9లో..



# మహిళకు నిరాశ!


## లోక్‌సభలో వీగిపోయిన రిజర్వేషన్ బిల్లు

- ఓటేసిన 528 మంది సభ్యులు
- అనుకూలంగా 298 మంది ఓటు
- 230 మంది సభ్యులు వ్యతిరేకం
- మూడింట రెండొంతుల మెజారిటీలో విఫలం
- డీలిమిటేషన్ బిల్లు, యూటీల సవరణ బిల్లు ఉప సంహరణ
- అంకెల్లో గెలిచి.. రాజ్యాంగ బద్ధంగా ఓడి..
- దక్షిణాది గళం.. డీలిమిటేషన్ సెగ

9లో..

న్యూఢిల్లీ, సిటీ టైమ్స్

మహిళలకు 2029 నుంచి చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. మహిళా రిజర్వేషన్ చట్టం సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీని ఎన్డీఏ సాధించలేకపోవడంతో బిల్లు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఈ క్రమంలో మిగతా రెండు బిల్లులు..డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026లను వెనక్కి తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు.





## మహిళా బిల్లు ఒక పెద్ద మోసం

- లోక్‌సభలో రాహుల్ గాంధీ
- దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం
- బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదు



9లో..



## తేజస్వీ సూర్య తప్పు మాట్లాడలేదు

- తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి రేవంత్
- కేంద్ర మంత్రి బండి సంజయ్
- కాంగ్రెస్ తప్పిదాలతో యువకులు ఆత్మబలిదానాలు

2లో..

## బాయిల్డ్ రైస్ సేకరించండి

- 30 లక్షల మెట్రిక్ టన్నులు కలెక్ట్ చేయండి
- కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ విజ్ఞప్తి
- రేవంత్ వెంట మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

9లో..



## భానుడి భగభగ

- రానున్న 6 రోజులు మరింత తీవ్రం
- అవసరమైతే స్కూళ్లు క్లోజ్!
- అవసరమైతేనే బయటికి రావాలి
- లేదంటే నీడలోనే ఉండాలన్న ఐఎండీ



2లో..

## హర్మూజ్ తెరిచిన ఇరాన్

- వాణిజ్య నౌకలకు లైన్ క్లియర్
- ఇరాన్‌తో ఒప్పందం దిశగా వెళ్తున్నాం: ట్రంప్
- త్వరలో మరోసారి ఇరాన్‌తో చర్చలు

2లో..





టెహ్రాన్, సిటీ టైమ్స్

అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి చర్చలు జరగనున్న తరుణంలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. వాణిజ్య నౌకల కోసం హర్మూజ్ జల సంధిని పూర్తిగా తెరిచినట్టు ఇరాన్ శుక్రవారం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఇరాన్ నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాగతించారు. అయితే, ఇరాన్‌తో చేసుకునే ఒప్పందం 100 శాతం పూర్తయినంత వరకూ హర్మూజ్ దిగ్బంధనం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## రేవంత్‌ది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అసదుద్దీన్ ఫార్ములా

- అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



న్యూఢిల్లీ, సిటీ టైమ్స్

దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు.

2లో..

## రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ ఎన్నిక



2లో..

న్యూఢిల్లీ, సిటీ టైమ్స్

రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ ఎన్నికయ్యారు. వరుసగా మూడు సార్లు ఆయన ఉప సభాపతి పదవిని చేపట్టడం విశేషం. ఏప్రిల్ 10న హరివంశ్ డిప్యూటీ ఛైర్మన్‌గా రాజీనామా చేశారు.

## తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలి

- డీజీపీ శివధర్ రెడ్డికి పొన్నం ప్రభాకర్ లేఖ
- ఈ లేఖపై స్పందించిన డీజీపీ
- చట్టసభల్లో మాట్లాడిన అంశాలపై..
- చర్యలు తీసుకోవడానికి మాకు అధికారం లేదు

2లో..



హైదరాబాద్, సిటీ టైమ్స్

పార్లమెంటులో నియోజకవర్గాల పునర్విభజనపై చర్చ సందర్భంగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు.. తెలంగాణలో తీవ్ర విమర్శలకు కారణమైన సంగతి తెలిసిందే.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి దురుద్దేశం లేదు

- మా ప్రభుత్వం పాజిటివ్ గానే ఉంది
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్
- 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి
- మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని వెల్లడి

9లో..



## ఆరుగురు సజీవ దహనం

- కారు టైరు పేలడంతో బస్సుతో ఢీ
- కారులో ఉన్న ఆరుగురు మృతి
- కర్నాటకలో ఘోర విషాదం

9లో..





## తేజస్వీ సూర్య
# తప్పు మాట్లాడలేదు

- 2009లో సహకరించి వెనక్కి తగ్గారు
- దీని గురించే తేజస్వి సూర్య మాట్లాడారు

హైదరాబాద్, సిటీ టైమ్స్

తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలను కాంగ్రెస్ నేతలు తప్పుబడుతున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రాష్ట విభజన సమయంలో కాంగ్రెస్ తప్పిదాలతో పలువురు యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని ఎంపీ తేజస్వి సూర్య చెప్పారని తెలిపారు. 2009లో కాంగ్రెస్ తెలంగాణ ఏర్పాటుకు సహకరించి మళ్లీ వెన్నక్కి తగ్గారని.. దీని గురించే తేజస్వి సూర్య మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి గతంలో సోనియాగాంధీని బలిదేవత అన్నారన్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు.

కరీంనగర్‌లో రణభేరి కార్యక్రమానికి రేవంత్ రెడ్డి తుపాకీ పట్టుకొని వెళ్లారని కేంద్ర మంత్రి తెలిపారు. 1400 మంది బలిదానాలకు హత్యలకు కారణమైన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ఒక్క ఓటు, రెండు రాష్ట్రాలు అనే నినాదానికి కట్టుబడి, రాష్ట్ర విభజనకు మద్దతు ఇచ్చింది బీజేపీ అని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కావాలని అడ్డుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవినీతి గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.

# భానుడి భగభగ




హైదరాబాద్, సిటీ టైమ్స్

తెలంగాణలో తీవ్రమైన వడగాలుల పరిస్థితులు నెలకొన్నాయి. ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడంతో పలు జిల్లాల్లో జనాలు ప్రభావితం అవుతున్నారు. రాబోయే ఆరు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో తీవ్రమైన వడగాలుల పరిస్థితులు నమోదవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై తక్షణ సహాయక చర్యల కోసం ఆదేశాలు జారీ చేసింది. విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్.. జిల్లా కలెక్టర్లను నోడల్ అధికారులుగా నియమిస్తూ.. వైద్య, రెవెన్యూ, పురపాలక, అగ్నిమాపక, కార్మిక శాఖలతో సహా అన్ని విభాగాలను వేడి నివారణ చర్యలను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గత ఐదు రోజులుగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లో వడగాలుల సంబంధిత అనారోగ్యాల కారణంగా 10 మందికి పైగా మరణించినట్లు అధికారులు తెలిపారు.

అధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతాలను గుర్తించి, బస్ స్టేషన్లు, రద్దీగా ఉండే ప్రదేశాలలో కూలింగ్ సెంటర్లు, నీడ కోసం ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐస్ ప్యాక్‌లను పంపిణీ చేయాలని కూడా చెప్పారు. ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలు అవసరమైతే పనివేళలను తగ్గించవచ్చు, తరగతులను నిలిపివేయవచ్చు, అయితే విద్యార్థులకు వాటర్ బ్రేక్స్ తప్పనిసరిగా అందించాలి. ప్రజలు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3:30 గంటల వరకు బయట తిరగకుండా ఉండాలని, తగినంత నీరు తాగాలని, మాస్కులు, కళ్లద్దాలు ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

వరుసగా రెండు రోజుల పాటు తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదైన తర్వాత, వడగాలుల ప్రభావిత ప్రాంతాలను రెడ్ అలర్ట్ జోన్‌లుగా వర్గీకరిస్తారు. దీనికి ప్రభుత్వం మరింత ముమ్మరంగా స్పందించాల్సి ఉంటుంది. గురువారం, జగిత్యాల జిల్లాలోని ధర్మపురిలో రాష్ట్రంలో అత్యధికంగా 44.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సంవత్సరం ఇప్పటివరకు ఇదే అత్యధిక ఉష్ణోగ్రత. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాలు, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట సహా తొమ్మిది జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటాయి. రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన వేడి పరిస్థితులు కొనసాగుతున్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు ఆకస్మిక ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. జగిత్యాల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మెదక్ తదితర జిల్లాల్లో ఏప్రిల్ 19, 20 తేదీల మధ్య తేలికపాటి నుంచి మోస్తరు వర్షం, వడగళ్లు పడే అవకాశం ఉంది.

## తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై
# చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్, సిటీ టైమ్స్

పార్లమెంటులో నియోజకవర్గాల పునర్విభజనపై చర్చ సందర్భంగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు.. తెలంగాణలో తీవ్ర విమర్శలకు కారణమైన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విభజనను.. భారత్, పాకిస్తాన్ విభజనతో పోల్చిన తేజస్వీ సూర్య.. తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తేజస్వీ సూర్య చేసిన ఆ వ్యాఖ్యలపై తెలంగాణలో బీజేపీ మినహా కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా అన్ని పార్టీలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణ విభజనపై తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మంత్రి పొన్నం ప్రభాకర్ .. ఆయనపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తేజస్వీ సూర్య వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో తెలంగాణ ప్రజలను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన తేజస్వీ సూర్యకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తేజస్వీ సూర్య లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని మంత్రి పొన్నం.. లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. ఈ నేపథ్యంలోనే తాజాగా చర్యలు చేపట్టాలంటూ తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి లేఖ రాశారు. అయితే ఆ లేఖపై స్పందించిన డీజీపీ శివధర్ రెడ్డి.. లోక్‌సభ సహా చట్టసభల్లో ఎంపీలు మాట్లాడిన మాటలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉండదని డీజీపీ తేల్చి చెప్పారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ప్రజలను కించపరిచేలా లోక్‌సభ వేదికగా తేజస్వీ సూర్య మాట్లాడుతూ ఉంటే.. అక్కడే ఉన్న తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు, కేంద్రమంత్రులు మౌనంగా ఉండటం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భారత్‌పాకిస్తాన్ విభజనతో తెలంగాణ ఏర్పాటును పోల్చడం సరికాదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్‌పై చర్చలో భాగంగా మాట్లాడిన తేజస్వీ సూర్య.. బ్రిటీష్ పాలకులు భారత్ పాకిస్తాన్ దేశాలను విభజించిన దానికంటే దారుణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణను వేరు చేశారంటూ తెలంగాణ రాష్ట్ర విభజనను ప్రస్తావిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపాయి. మరోవైపు.. అటు బీఆర్ఎస్ నేతలతోపాటు.. కవిత కూడా తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండిస్తూ.. ప్రకటనలు విడుదల చేశారు.

## శాశ్వతంగా అధికారంలో
# ఉండాలని బీజేపీ కుట్ర

- టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. కోదండ రాం

హైదరాబాద్, సిటీ టైమ్స్



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోదండ రాం తెలిపారు. ఎంతో మంది ప్రాణ త్యాగం చేస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని గుర్తు చేశారు. తెలంగాణ ఆకాంక్షలను బీజేపీ సీనియర్ నేతలు సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ అర్థం చేసుకున్నారని చెప్పారు. తేజస్వీ సూర్యని బీజేపీ నేతలు వెనకేసుకు రావడం బాధాకరమని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగానే తెలంగాణ ఏర్పాటైందని చెప్పారు. పదే పదే తెలంగాణను కించ పరచడం పద్ధతి కాదంటూ బీజేపీ నేతలకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో ప్రొ. కోదండ రాం విలేకర్లతో మాట్లాడుతూ.. ఏ మాత్రం సందర్భం లేకుండా తెలంగాణ ఏర్పాటుపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ తేజస్వీ సూర్యపై మండిపడ్డారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రాల కూర్పు జరుగుతుందని వివరించారు. ఏ మాత్రం అవగాహన లేకుండా బ్రిటిష్ కాలం నాటి పరిస్థితులకు తెలంగాణ ఏర్పాటుకు ముడి పెడుతూ తేజస్వీ సూర్య విమర్శలు చేశారని విమర్శించారు. బీజేపీ ఎంపీ మాట్లాడుతుంటే.. కేంద్ర మంత్రులు కూడా ఆయన్ని నిలువరించక పోవడం బాధాకరమన్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి సంబంధించిన బిల్లుకు బీజేపీ నేతలు సుష్మా స్వరాజ్, వెంకయ్య నాయుడు మద్దతు ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ విషయం అర్థం చేసుకోకుండా.. తేజస్వీ సూర్య మాట్లాడటం బాధాకరమన్నారు. తెలంగాణను విమర్శించే విధంగా తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర బీజేపీ ఎంపీలు ఖండించక పోవడం శోచనీయమని పేర్కొన్నారు. తేజస్వీ సూర్య వ్యాఖ్యలు పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అతడిపై చర్యలు తీసుకోవాలని బీజేపీలోని సీనియర్లకు స్పష్టం చేశారు.

డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందితే.. రాష్ట్రాలకు సంబంధించిన సీట్లను జనాభా ప్రాతిపదికన కేటాయిస్తారని ప్రొ. కోదండ రాం తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారమా?.. 2026 జనాభా లెక్కల ప్రకారమా? ఈ డీలిమిటేషన్ చేస్తుంది అనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని కేంద్రాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉత్తరాది, దక్షిణాది మధ్య అసమతుల్యత, తారతమ్యాలు ఈ డీలిమిటేషన్ చూపిస్తుందన్నారు. అన్ని రాష్ట్రాలకు అర్థవంతమైన భాగస్వామ్యం ఉండాలని.. లేకంటే గొడ్డలి పోట్టు లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు.

దేశ ప్రయోజనాలను మర్చిపోయి డీలిమిటేషన్ బిల్లు తీసుకురావడం బాధాకరమన్నారు. డీలిమిటేషన్, సీట్ల ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీట్ల పెంచుకుని శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ బలంగా ఉన్న రాష్ట్రాల్లో సీట్లు పెంచుకుని.. ఆధిపత్యాన్ని పెంచుకోవాలని చూస్తోందని ఆ పార్టీ నేతల తీరును ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ రిజర్వేషన్స్ బిల్లును కేంద్రం తొక్కి పెట్టిందని గుర్తు చేశారు. మే 12వ తేదీన తెలంగాణ జన సమితి ప్లీనరీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్లీనరీ వేదికగా తమ భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి 4వ ప్లీనరీ పోస్టర్‌ను ప్రొ. కోదండ రాం ఆవిష్కరించారు.

## రేవంత్‌ది హైబ్రిడ్ ఫార్ములా కాదు..
# అసదుద్దీన్ ఫార్ములా

- దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా..
- డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతోంది
- రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు

న్యూఢిల్లీ, సిటీ టైమ్స్



దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ''అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయి. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్ములా'' అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

నార్త్ సౌత్ యుద్ధం అంటూ విషం చిమ్ముతున్నారు మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ అపోహలు సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం వారి రాజకీయ ప్రయోజనాల కోసమేనని ధ్వజమెత్తారు.

కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'దక్షిణ భారతదేశానికి న్యాయం చెయ్యడమే మోదీ ఫార్ములా. న్యాయమా, అన్యాయమా అనే దానిపై చర్చకు సిద్ధమా? అసదుద్దీన్ హైబ్రిడ్ ఫార్ములా ఇది, రేవంత్ రెడ్డి ఫార్ములా కాదు. మజ్లిస్ పార్టీ మహిళ రిజర్వేషన్లకు వ్యతిరేకం. ఈ పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను కలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీకి లొంగిపోయి పనిచేస్తోంది. 360 మంది తెలంగాణ ఉద్యమకారులను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపింది. తెలంగాణ చివరి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు. పార్లమెంట్లో బిల్లు పెట్టినప్పుడు కాంగ్రెస్ ఎంపీలే కారం పొట్లాలు, పెప్పర్ స్ప్రేలు కొట్టారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన తన వ్యాఖ్యలు తప్పు అయ్యాయని ఒప్పుకున్నారు. మహిళ రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు బిల్లును అడ్డుకునేవారు చరిత్రహీనులుగా మిగిలిపోతారు. దక్షిణాది రాష్ట్రాలకు నరేంద్ర మోదీ న్యాయం చేస్తున్నారు' అని అన్నారు.

# హర్మూజ్ తెరిచిన ఇరాన్

టెహ్రాన్, సిటీ టైమ్స్




అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి చర్చలు జరగనున్న తరుణంలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. వాణిజ్య నౌకల కోసం హర్మూజ్ జల సంధిని పూర్తిగా తెరిచినట్టు ఇరాన్ శుక్రవారం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఇరాన్ నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాగతించారు. అయితే, ఇరాన్‌తో చేసుకునే ఒప్పందం 100 శాతం పూర్తయినంత వరకూ హర్మూజ్ దిగ్బంధనం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అయితే, అనేక వివాదాస్పద అంశాలపై చర్చలు ఇప్పటికే చాలా వరకు పూర్తయి, ఏకాభిప్రాయం కుదరిందని, ప్రక్రియ త్వరగానే ముగుస్తుందని డొనాల్డ్ ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు.

''హర్మూజ్ జల సంధి పూర్తిగా తెరుచుకుని, వాణిజ్య నౌకల రాకపోకలకు 100 శాతం సిద్ధంగా ఉంది.. కానీ, ఇరాన్‌తో మా ఒప్పందం 100 శాతం పూర్తయ్యే వరకూ కేవలం టెహ్రాన్‌కు సంబంధించి మాత్రమే మా నేవీ దిగ్బంధనం కొనసాగుతుంది.. చాలా వరకు చర్చలు పూర్తయినందున ప్రక్రియ త్వరగా ముగిసే అవకాశం ఉంది'' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో ఈ మేరకు పోస్ట్ చేశారు. ఏది ఏమైనప్పటికీ, ఒప్పందంపై సంతకం చేసేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ట్రంప్ ప్రభుత్వం దిగ్బంధనాన్ని ఓ సాధనంగా వాడుకుంటోంది.

''లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందానికి అనుగుణంగా ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్ ఇప్పటికే ప్రకటించిన మార్గంలో కాల్పుల విరమణ సమయంలో హర్మూజ్ జలసంధి అన్ని వాణిజ్య నౌకల రాకపోకలకు పూర్తిగా తెరిచి ఉంటుంది'' అని అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఎక్స్ (ట్విట్టర్)లో పేర్కొన్నారు. హర్మూజ్ ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. క్రూడాయిల్ బ్యారెల్‌కు 10 శాతం మేర తగ్గడం విశేషం. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని, చర్చలు సానుకూలంగా సాగుతున్నాయని డొనాల్డ్ ట్రంప్ గురువారం ప్రకటించారు. ఒప్పందం జరిగితే ఇంధన సరఫరా సులభతరం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసింది. అంతేకాదు, తన వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియం అప్పగించడానికి ఇరాన్ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. గతేడాది జూన్‌లో ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా ఇజ్రాయెల్ జరిపిన దాడుల తర్వాత భూగర్భంలో కూరుకుపోయిన యురేనియం నిల్వలను వెలికి తీయడానికి ఇరాన్‌తో కలిసి పనిచేస్తామని ట్రంప్ వివరించారు. అయితే, దీనిపై ఇరాన్ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. మరి ఆ దేశం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది.

## రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా
# హరివంశ్ నారాయణ్ ఎన్నిక

- అభినందించిన ప్రధాని మోదీ
- వరుసగా మూడో సారి ఉప సభాపతిగా..

న్యూఢిల్లీ, సిటీ టైమ్స్



రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ ఎన్నికయ్యారు. వరుసగా మూడుసార్లు ఆయన ఉప సభాపతి పదవిని చేపట్టడం విశేషం. ఏప్రిల్ 10న హరివంశ్ డిప్యూటీ ఛైర్మన్‌గా రాజీనామా చేశారు. అనంతరం రాజ్యసభకు నామినేట్ అయిన ఆయన మళ్లీ ఆ పదవికి ఎన్నికయ్యారు. హరివంశ్‌ను ఉపసభాపతిగఎన్నుకోవడానికి కేంద్ర మంత్రి జేపీ నడ్డా రాజ్యసభలో తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. అనంతరం ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ, ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే డిప్యూటీ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నామినేటెడ్ సభ్యుడు డిప్యూటీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికవడం ఇదే మొదటిసారి.

ఉప సభాపతి ఎన్నిక అనంతరం మోదీ మాట్లాడుతూ.. ''వరుసగా మూడోసారి హరివంశ్ డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికవడం హర్షనీయం. ఆయనపై సభకు ఉన్న ప్రగాఢమైన నమ్మకానికి ఇది నిదర్శనం. అనుభవం, సభలో అందరినీ ఒకతాటిపై నడిపించడానికి ఆయన చేసిన ప్రయత్నాల వల్ల సభకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని'' మోదీ అన్నారు. ''డిప్యూటీ ఛైర్మన్ సభలో ప్రతిపక్షానికి తగిన ప్రాధాన్యం, సమయం ఇస్తారని నమ్ముతున్నా'' అని మల్లిఖార్జున ఖర్గే పేర్కొన్నారు. ఇదిలాఉండగా, హరివంశ్ ఎన్నికకు ముందే సమాజ్‌వాద్ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్‌లు సభ నుంచి వాకౌట్ చేశాయి.

## కేసీఆర్ మళ్లీ అధికారంలోకి

# వస్తేనే సమస్యలకు పరిష్కారం

**- రాగం హరి శంకర్ యాదవ్**

**- నల్లగండ్లలో సమస్యలపై ఇంటింటి పర్యటన**

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (సిటీటైమ్స్):**



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తేనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ పేర్కొన్నారు. గతంలో నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గొలిదొడ్డి కేశవ్ నగర్ ప్రాంతంలో స్థానికులు వీధి దీపాల సమస్యలను తెలియజేయగా వెంటనే స్పందించిన బీఆర్ఎస్ నాయకత్వం పాడైన స్ట్రీట్ లైట్లను మరమ్మతు చేసి, కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ స్ట్రీట్ లైట్ల పనితీరును పరిశీలించేందుకు రాగం హరి శంకర్ యాదవ్ ఇంటింటి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా ప్రజలు పింఛన్లు, డ్రైనేజీ, రేషన్ కార్డులు వంటి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలై ప్రజలకు సకాలంలో అందేవని, ప్రస్తుతం ప్రభుత్వం వాటి అమలులో విఫలమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు, కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తేనే తమ సమస్యలకు పూర్తి పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ప్రజల అభిప్రాయాలను శ్రద్ధగా విన్న రాగం హరి శంకర్ యాదవ్, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాయం, భీమరాజు, రవి కుమార్, సాయిరాం, ఈ. రమేష్, పి. రమేష్, మారుతి, గోపాల్, సాంబ, నర్సింహా, పి. శ్రీను, ఎం. నర్సింహా, ఎం. తిరుపతి, ఎం. తిమ్మయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబరాబాద్ వ్యాప్తంగా 'ఫ్రైడే డ్రై డే' అవగాహన

**- యాంటీ-లార్వా నివారణ చర్యలు ముమ్మరం**

**- సీఎంసీ కమిషనర్ శ్రీజన**

**సైబరాబాద్, ఏప్రిల్ 17 (సిటీటైమ్స్):**




దోమల వృద్ధిని అరికట్టి వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 'అర్బన్ మలేరియా స్కీమ్' కింద శుక్రవారం అన్ని జోన్లలో ముమ్మరంగా యాంటీలార్వా ఆపరేషన్లు, ఎంటమాలజీ చర్యలను చేపట్టినట్లు కమిషనర్ శ్రీజన తెలిపారు. మొత్తం 107 కాలనీలలో తనిఖీలు నిర్వహించి 287 దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించగా, 109 కేంద్రాల్లో నివారణ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి నిర్మూలించేందుకు బహిరంగ ప్రదేశాల్లో, పాత్రల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, అవసరమైన చోట యాంటీలార్వా మందులతో చర్యలు చేపట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. అన్ని జోన్లలో 'ఫ్రైడే డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డెంగ్యూ, మలేరియా, చికున్గున్యా వంటి వ్యాధులను నివారించి పౌరులకు సురక్షిత వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పనుల పర్యవేక్షణకు కార్పొరేషన్ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి నిల్వ పాత్రలు, కూలర్లు, ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, నీరు నిల్వ అయ్యే అవకాశం ఉన్న పాత సామగ్రిని తొలగించాలని ప్రజలకు సూచించారు. తనిఖీలకు వచ్చే క్షేత్రస్థాయి సిబ్బందికి సహకరించాలని, దోమల ఉత్పత్తికి సంబంధించిన సమస్యలను 'మై క్యూర్' యాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

# ఆ క్షణం... ఆ స్పందన... ఒక ప్రాణం





**- సీపీఆర్, గోల్డెన్ అవర్‌పై నగరవ్యాప్తంగా చైతన్యం**

**- చూసే వారిగా కాదు... రక్షించే వారిగా మారాలి**

**సైబరాబాద్, ఏప్రిల్ 17 (సిటీటైమ్స్):**

ప్రమాదం జరిగిన తొలి క్షణాల్లో సరైన స్పందన ఉంటే ప్రాణాలను కాపాడవచ్చన్న సందేశంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నగరవ్యాప్తంగా విస్తరించారు. మాధాపూర్, గచ్చిబౌలి, మియాపూర్, ఆర్‌సీ పురం ప్రాంతాల్లో ఒకేసారి నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యాన్ని రగిలించాయి. చూసే వారిగా నిలిచిపోకుండా, రక్షించే వారిగా మారాలన్న సందేశం స్పష్టంగా ప్రతిధ్వనించింది.

**మాధాపూర్‌లో వైద్యుల ప్రత్యక్ష ప్రదర్శన**

మాధాపూర్ పరిధిలో మెడికోవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రావణి, డాక్టర్ తనుజ రెడ్డి సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రత్యక్షంగా చూపిస్తూ పాల్గొన్న వారితో సీపీఆర్ అభ్యాసం చేయించారు. ఏడీసీపీ హనుమంతరావు, ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి ట్రాఫిక్ నియమాల పాటింపుపై స్పష్టమైన సందేశం ఇచ్చారు.

**గచ్చిబౌలి జంక్షన్‌లో స్పందనకు పిలుపు**

గచ్చిబౌలి జంక్షన్ వద్ద కాంటినెంటల్ ఆసుపత్రి వైద్య బృందం అత్యవసర స్పందన పద్ధతులను ప్రదర్శించింది. పాదచారులు, వాహనదారులు ఆగి వీక్షిస్తూ శిక్షణలో భాగమయ్యారు. నిజాంపేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అంబులెన్స్ బృందం ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన చర్యలను వివరించింది.

**మియాపూర్, ఆర్‌సీ పురంలో అవగాహన విస్తరణ**

మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శ్రీకర ఆసుపత్రి వైద్యులు సీపీఆర్ ప్రాముఖ్యతను వివరించగా, ఆర్‌సీ పురంలో మహిమా ఆసుపత్రి వైద్యులు గోల్డెన్ అవర్ స్పందనపై శిక్షణ ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే తీసుకునే నిర్ణయాలే ప్రాణాలను నిలబెడతాయని స్పష్టం చేశారు.

**చూసే వారిలో నుంచి రక్షకుల దిశగా**

ఈ కార్యక్రమాల ప్రత్యేకత — చెప్పడం కాదు, చేయించడం. ప్రమాద సమయంలో చేయాల్సిన చర్యలను ప్రజలే స్వయంగా అభ్యసించడం ద్వారా అవగాహనను ఆచరణలోకి తీసుకువచ్చారు. తొలి కొన్ని నిమిషాల్లో తీసుకునే సరైన నిర్ణయం ప్రాణాలను కాపాడగలదన్న సందేశం ప్రతి చోట స్పష్టమైంది.

ప్రమాదం జరిగితే చూస్తూ నిలబడే సమయం కాదు... స్పందించే సమయం. ఆ క్షణం... ఆ స్పందన... ఒక ప్రాణం.








## నేడే భౌరంపేటలో హిందూ సమ్మేళనం మహాసభ


**- విజయవంతం చేయాలని పీసరి కృష్ణారెడ్డి పిలుపు**

**దుండిగల్, ఏప్రిల్16(సిటీటైమ్స్):**

కులాలు రాజకీయపార్టీలకు అతీతంగా హిందువులు అంతా ఐక్యతను చాటాలని, శనివారం సాయంత్రం 5 గంటలకు బౌరంపేట్ మల్లన్న గుడి దగ్గర భ్రమరాంబ మల్లికార్జున ఫంక్షన్ హాల్ నందు నిర్వహించే హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి నాయకులు పీసరి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం బౌరంపేట గ్రామ, సుకృతి హోమ్స్ కీర్తి హోమ్స్ ల్యాండ్ మార్క్ 2 ఎస్ఆర్కే ప్రణీత్ మీడోస్,బ్లూమ్స్, డాలర్ మీడోస్ గ్రామం వివిధ గేటెడ్ కమ్యూనిటీ వాసులను పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం సమితి సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఈ హిందూ సమ్మేళనం సభ ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందినది కాదని, ఏ ఒక్క కులానికి చెందినది కాదని కులాలు రాజకీయ పార్టీలను పక్కన పెట్టి అధిక సంఖ్యలో పాల్గొని హిందువుల ఐక్యత చాటాలని తెలిపారు. విడిపోయి వీణలు వాయించే వేళ్ళు కాదు తేడా వచ్చినపుడు పిడికిలిగా మారి పంజా విసరాల్సిన అవసరం ఉందని గడపలోనే కులం గడప దాటితే హిందువులమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ నగర్ కార్యవాహ బీ లక్ష్మారెడ్డి, కమిటీ ఉపాధ్యక్షులు కైలాష్‌గుప్తా, బైండ్ల గోపాల్, కుమ్మరి నాగరాజు, సభ్యులు వై లక్ష్మికాంత్ రెడ్డి, వై శ్రీనివాస్ రెడ్డి, కమ్మరి రమేష్‌నాసి శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీయూ వద్ద బాలుడు అదృశ్యం

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (సిటీటైమ్స్):**




గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్‌సీయూ) వద్ద బాలుడు అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శంకర్‌పల్లికి చెందిన ప్రొఫెసర్ ఆర్. చంద్రశేఖర్ తన కుమారుడు మాస్టర్ సుజిత్ చంద్రశేఖర్ (15)తో కలిసి శుక్రవారం (ఏప్రిల్ 17) హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి వచ్చారు. ఈ సమయంలో సుజిత్ రెండో గేటు వద్ద నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ప్రొఫెసర్ చంద్రశేఖర్ పోలీసులను ఆశ్రయించారు.

బాలుడు నలుపు రంగు టీషర్టు, నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, సుమారు 4.5 అడుగుల ఎత్తు, గోధుమ వర్ణం కలిగినవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, బాలుడి ఆచూకి తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

## విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు

**- హామీలు కాకుండా వారి డిమాండ్లను అమలు చేయాలి**

**- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

**కొత్తగూడెం , సిటీ టైమ్స్ ,**

కొత్తగూడెం పట్టణం లో గల భజన మందిరం ప్రాంతంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లేమని , సమ్మె విరమణ కోసం ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మె విరమణ చేయాలని చెప్పినప్పటికీ సమ్మె విరమణ కోసం హామీలు కాకుండా చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఐక్య పోరాటాల ద్వారా మాత్రమే ప్రభుత్వం దిగి వచ్చిందని అన్నారు.విద్యుత్ ఆర్టిజన్లు ఒక కేటగిరీగా ఏర్పడినప్పటి నుండి వారికి ఎపిఎస్ఇబి రెగ్యులేషన్స్ వర్తింపజేయాలని, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆ కార్మికులు కోరుతున్నారనీ కానీ వీరి డిమాండ్లను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఆరోపించారు... కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యుత్ సంస్కరణల వలన విద్యుత్ సంస్థలు ప్రైవేటుపరం అయి కార్మికుల ఉద్యోగాలు కూడా పోయే ప్రమాదం ఏర్పడుతుందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అంటూ, సామాన్య ప్రజానీకం కూడా విద్యుత్ ఆర్టిజన్ల న్యాయమైన సమ్మెను ఆదరించాలని, వారికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు , జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ , నాయకులు నాగకృష్ణ ,గణేష్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.




సిటీటైమ్స్
www.citytimesnews.com
epaper.citytimesdaily.com



# దానవుల చేతుల్లో "భూదాన్" భూములు

## ఉవ్వెత్తున ఎగిసిపడిన "భూదాన్ యజ్ఞానికి" నేటికీ 75 ఏళ్ళు నిండాయి



**1951వ దశకంలో ఉవ్వెత్తున ఎగిసిపడిన ప్రజా ఉద్యమ కెరటం "భూదాన్ యజ్ఞం". స్వాతంత్ర్యం అనంతరం ప్రజలలో దేశ భక్తిని, సమానత్వాన్ని చాటి చెప్పడానికి బాగా సహకరించిన సానుకూల సందర్భం. ఇదే స్ఫూర్తితో భారత దేశ వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు దాతృత్వంతో "భూదాన్ యజ్ఞానికి" దానం చేసిన "భూదాన్ భూములు" ఇప్పుడు దానవుల చేతుల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నాయి. భూమి లేని నిరుపేద ప్రజలను భూమి యజమానులుగా చేయాలన్న ఆచార్య వినోబా భావే దృఢ సంకల్పం మన రెండు తెలుగు రాష్ట్రాలలో ఘోర పరాభవానికి గురవుతున్నది. కంచె చేను మేసింది అన్న చందంగా భూదాన్ భూములను సంరక్షించాల్సిన ప్రభుత్వాలు భూదాన్ భూములను ప్రభుత్వ భూములుగా మార్చివేసి కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తున్నాయి.**

స్వాతంత్ర్యం సిద్ధించుకున్న భారతావనిలో ప్రజా జీవనంలో ఆర్థిక తారతమ్యాలు తొలగిపోవాలంటే భూమి లేని బడుగు బలహీన వర్గాల సామాన్య ప్రజలు భూమి యజమానులుగా మారాలన్న ఏకైక లక్ష్యంతో ఆచార్య వినోబా భావే తలపెట్టిన "భూదాన్ యజ్ఞం" దేశంలోని మూడవ వంతు భూభాగాన్ని కదిలించింది. ఆయన తన పాద యాత్ర ద్వారా వేలాది కిలోమీటర్లు ప్రయాణించి, వందలాది ప్రాంతాలను సందర్శించి, లక్షలాది మంది రైతులను కదిలించి, సుమారు 50 లక్షల ఎకరాల భూములను తన భిక్షాటన ద్వారా సేకరించారు. 1951వ దశకంలో ప్రారంభమై, కొన్ని సంవత్సరాల కాలంపాటు కొనసాగిన "భూదాన్ యజ్ఞం" సామాన్య ప్రజా చైతన్యానికి నూతన శ్రీకారం చుట్టింది.

అయితే ఆచార్య వినోబా గారి కాలంలో పంచబడిన భూదాన్ భూములను కూడా ఇప్పటికీ ప్రభుత్వాలు క్రమబద్ధీకరించకపోవడంతోనూ, భూదాన్ భూములపైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతోనూ, స్వయంగా ప్రభుత్వాలే భూదాన్ భూములను స్వాహా చేస్తుండడంతోనూ దీనిని ఆసరాగా చేసుకొని భూబకాసురుల, రియల్ మాయగాళ్లు రెచ్చిపోతున్నారు. "భూదాన్" లక్ష్యాన్ని, చట్టం యొక్క నిబంధనలను తొక్కుకుంటూ వెళ్లి భూదాన్ భూములను కబ్జా చేస్తున్నారు. వాళ్లకు మేమైనా తక్కువా అంటూ చట్టాలను సంరక్షించాల్సిన ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు కూడా భూదాన్ భూములను దొడ్డి దారుల్లో దక్కించుకునేందుకు తెగబడుతున్నారు. తాజాగా తెలంగాణా రాష్ట్రంలో అత్యంత విలువైన భూదాన్ భూములను దొడ్డి దారిలో పలువురు ఉన్నత అధికారులు రిజిస్ట్రేషన్స్ చేయించుకున్న వైనం తెలంగాణ హైకోర్ట్ జోక్యంతో వెలుగులోకి వచ్చింది. ఇంకా వెలుగులోనికి రాకుండా రాజకీయ నాయకుల కబంధ హస్తాల్లోనూ, కబ్జాదారుల కోరల్లోనూ చిక్కుకుపోయిన అనేక సంఘటనలున్నాయి. ఇలా అన్ని విధాలుగా భూదాన్ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయి.

దాంతో ఒక ఉక్కు మనిషి దృఢ సంకల్పం అడుగడుగునా అబాసుపాలవుతుంది. సమాజ హితం కోరి ఆచార్య వినోబా చేసిన జీవిత కాలపు త్యాగానికి విలువ లేకుండా పోయింది. రాజ్యాంగబద్ధమైన గెజెట్ ద్వారా ప్రభుత్వ రికార్డుల్లో, ప్రభుత్వ సంరక్షణలో భద్రముగా ఉండవలసిన భూదాన్ భూములు ఇప్పుడు భూబకాసురుల చేతుల్లో విచ్చలవిడిగా అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. వాటిని నేరుగా సంరక్షించగలిగిన భూదాన్ యజ్ఞ బోర్డులు రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అమలులో లేవు. వీటి ఏర్పాటుకు ప్రభుత్వాలు ఆసక్తి చూపకపోగా, భూదాన్ భూములను ఎలా కాజేయాలా అని యోచించడం ఎంతో బాధాకరమైన విషయం.

**క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్న "భూదాన్ భూములు"**

భారత దేశంలోని మహారాష్ట్ర, ఒరిస్సా, చత్తీస్ ఘడ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ లాంటి పలు రాష్ట్రాలలో 1965 'భూదాన్/గ్రామదాన్' చట్టం ఎంతో పటిష్టంగా అమలు జరుగుతోంది. కానీ మన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతోపాటు కొన్ని రాష్ట్రాలలో మాత్రం చాలా విభిన్నమైన గడ్డు పరిస్థితులు ఈ చట్టాన్ని పూర్తిగా మరుగున పడేశాయి. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 'భూదాన్ యజ్ఞ బోర్డు' కార్యకలాపాలు ఎలా జరిగాయి, ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో ఎలా జరుగుతున్నాయి అనే కోణంలో గనుక మనం పరిశీలన చేసినట్లయితే మన తెలుగు రాష్ట్రాలలో ఈ చట్టానికి ఎన్ని తూట్లు పడ్డాయో చాలా స్పష్టంగా అర్థమవుతుంది.

భూదాన్ ఆవిష్కర్త ఆచార్య వినోబా భావే తన మరణానికి ముందు ఆయన ఒక వీలునామా వ్రాశారు. దాని ద్వారా తన మరణానంతరం భూదాన్ భూములపైనా, భూదాన్ యజ్ఞ బోర్డు నియామకంపైనా సర్వాధికారాలు 'సర్వ సేవా సంఘ్' అనగా వార్ధాలోని అఖిలభారత సర్వోదయ మండల్ కి చెందుతాయని నిర్ధారించారు. ఈ వీలునామా ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న భూదాన్ భూములపైన, భూదాన్ యజ్ఞ బోర్డు నియామకాలపైన సర్వ సేవా సంఘ్ సర్వాధికారాలు కలిగి ఉంది. దీనిని దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి దానినే పాటిస్తున్నాయి. కానీ ఒక ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం సర్వ సేవా సంఘ్ సంబంధం లేకుండా దొడ్డి దారిన 1988లో ఒకసారి, 2012లో ఒకసారి అడ్డగోలుగా అప్పటి ప్రభుత్వాల యొక్క సొంత నిర్ణయాలతో భూదాన్ యజ్ఞ బోర్డులను నియమించడం జరిగింది. దీనిని తీవ్రంగా పరిగణించిన సర్వ సేవా సంఘ్ న్యాయస్థానాల ద్వారా న్యాయాన్ని పొందుకునే లోపు ఆయా బోర్డుల కాలపరిమితి ముగిసిపోవడంతో న్యాయ స్థానాలు ఇచ్చిన తీర్పులను కూడా ఆయా ప్రభుత్వాలు తుంగలో తొక్కేసాయి. ఆ రెండు బోర్డుల పదవీ కాలాలలోనే అనేక వేల ఎకరాల భూములు అక్రమంగా చేతులు మారిపోయాయి. నిరుపేద కుటుంబాలకు చెందాల్సిన భూదాన్ భూములు రాజకీయ అక్రమార్కుల కబంధ హస్తాలలోకి వెళ్ళిపోయాయి. 1966' భూదాన్/గ్రామదాన్' చట్టం యొక్క నియమ బంధనలతో సంబంధం లేకుండా, వారికి ఇష్టం వచ్చిన వారికి ఈ బహములను కేటాయించేసి, ఎటువంటి తీర్మానాలు, గెజిట్ సవరణలతో సంబంధం లేకుండా పూర్తి చట్ట వ్యతిరేకముగా వారికి వారే వేలాది ఎకరాల భూములు పంచేసుకున్నారు. అయితే ఇదంతా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన జరగక ముందు పరిస్థితి.

రాష్ట్ర విభజన తర్వాతా తెలంగాణ ప్రభుత్వం భూదాన్ యజ్ఞ బోర్డును శాశ్వతంగా రద్దు చేసేసి భూదాన్ భూములపైన పూర్తి గుత్తాధికారాన్ని ప్రకటించేసుకుంది. రెవిన్యూ అధికారులకే సర్వాధికారాలు కట్టబెట్టి, ఇప్పుడు భూదాన్ భూములన్నిటినీ ప్రభుత్వ భూములుగా నోటిఫై చేసేందుకు కసరత్తులు చేస్తుంది. ఇక ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అయితే అసలు భూదాన్ భూములంటే ఏమిటి అని ఎదురు ప్రశ్న వేసే పరిస్థితిలో ఉంది. అంటే గత 10 ఏళ్లలో ఆ స్థాయిలో భూదాన్ భూములు మాయమైపోయాయన్నమాట. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అయితే భూదాన్ భూములకు కనీసం లెక్కా పత్రం కూడా లేదు. ఈ భూదాన్ భూములకు పూర్తి స్థాయిలో అండగా నిలబడి ఆ భూములను సంరక్షించాల్సిన ప్రభుత్వాలు ఈ స్థాయిలో అలసత్వాన్ని ప్రదర్శిస్తుంటుంటే ఆచార్య వినోబా చేసిన త్యాగానికి, ఆయన లక్ష్యానికి ప్రభుత్వాలు ఎంత ప్రాధాన్యతను ఇస్తున్నాయో మనం అర్థం చేసుకోవచ్చు.

1965 'భూదాన్/గ్రామదాన్' చట్టం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అమలులోకి వచ్చినప్పుడు ఈ రాష్ట్రంలో సుమారు 2 లక్షల ఏభై వేల పైచిలుకు ఎకరాలు భూదాన్ భూములు ఉన్నట్లుగా 'గెజిట్'లో నమోదు చేయబడ్డాయి. 1982లో ఆచార్య వినోబా భావే మరణం సంభవించే నాటికి దాదాపు 40 వేలఎకరాల భూములు మాత్రమే ఈ రాష్ట్రంలో పారదర్శకంగా భూమి లేని నిరుపేదలకు పంచబడ్డాయి. మిగిలిన భూములన్నీ ప్రభుత్వ సంరక్షణలోనే ఉన్నాయి. అయితే 2014లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం రెండు తెలుగు రాష్ట్రాలుగా విభజించబడినప్పుడు సుమారు 80 వేల ఎకరాల భూదాన్ భూములు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనూ, సుమారు 1 లక్షా 30 వేల ఎకరాల భూదాన్ భూములు తెలంగాణ రాష్ట్రంలోనూ ఉన్నట్లుగా లెక్కలు చూపించారు. 2014 తరువాత ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా ఇప్పటి వరకూ 'భూదాన్ యజ్ఞ బోర్డు'ల నిర్మాణం జరగలేదు. అయితే 2023లో మాత్రం ఆంధ్ర ప్రదేశ్లో అధికారంలో ఉన్న అప్పటి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సర్వ సేవా సంఘ్ సిఫారసు లేకుండా తమ పార్టీకి చెందిన ఒక వ్యక్తిని కేవలం ఛైర్మన్ గా మాత్రం నియమిస్తూ, భూదాన్ యజ్ఞ బోర్డును నియమిస్తున్నట్లుగా ప్రత్యేక గెజిట్ ను తీసుకొచ్చింది. ఈ విషయం సర్వ సేవా సంఘ్ దృష్టికి వెళ్ళడంతో దీనిని సవాలు చేస్తూ వారు ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. దాంతో న్యాయ స్థానం ఆ గెజిట్ను రద్దు చేస్తూ, సర్వ సేవా సంఘ్ సిఫారసు లేకుండా భూదాన్ యజ్ఞ బోర్డు నిర్మాణం సాధ్యం కాదని, 2023లో ప్రభుత్వం విడుదల చేసిన ఆ గెజిట్ చెల్లదని దానిని కొట్టివేస్తూ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఒక సంచలన తీర్పును వెలువరించింది.

ఇదిలా ఉండగా ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో వేలాది ఎకరాల భూదాన్ భూములు ప్రభుత్వ నిర్లక్ష్యంతో, దుర్నీతితో అక్రమార్కుల కబంధ హస్తాలలో చిక్కుకుని ఉన్నాయి. ఈ భూములు చట్ట ప్రకారం ఎప్పటికీ ఎవ్వరికీ బదలాయించబడవని రాజకీయ నాయకులకు, అధికారులకు ఖచ్చితంగా తెలిసినప్పటికీ ఆ భూముల ధరలు ఆకాశానికి అంటడంతో వారు మరింత దురాగతాలకు పాల్పడుతున్నారు. వాటిని దక్కించుకోవడానికి అనేక విధాలుగా దొడ్డి దారుల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు ఈ భూములకు పూర్తి సంరక్షణ బాధ్యత వహించాల్సిన ప్రభుత్వాలు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో వారి ఆగడాలకు అడ్డుకట్టలు లేకుండా పోతున్నాయి. కొంత శాతం భూములైతే ఇంకా దాతల వారసుల గుప్పిట్లోనే ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. వాటిని దానం చేసిన దాతల వారసులు, వారి పేరు చెప్పుకునే (వారసుల ముసుగులో) డూప్లికేట్ వారసులు ఆ భూములను సొంతం చేసుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.

అయితే ప్రజలందరూ గ్రహించాల్సిన విషయమేమిటంటే భూదాన్ భూములపై చేయబడ్డ ప్రత్యేకమైన గెజిట్ (రాజ పత్రం) ప్రకారం ఆ భూములు ఎప్పటికైనా సర్వ సేవా సంఘ్ నకు చెందవలసినవే గాని, ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎవరికీ బదలాయించబడవు. సర్వ సేవా సంఘ్ భూదాన్ యజ్ఞ బోర్డు ద్వారా చట్ట ప్రకారంగా స్వచ్ఛందంగా ఎవరికైనా వితరణ చేయాలి, లేదా నిరుపేదల అవసరాల కోసం ప్రభుత్వం కోరితే సర్వ సేవా సంఘ్ అనుమతించాలి తప్ప 1965 'భూదాన్ గ్రామదాన్' చట్టంలో మరే ఇతర మార్పులు చేయడానికి ఎటువంటి సౌలభ్యం లేదు.

దీనిని ఇప్పటికైనా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ విషయాన్ని గుర్తించి, ఒక మహోన్నత ఆశయంతో, ధృడ సంకల్పంతో ఆచార్య వినోబా భావే యజ్ఞంగా భావించి కొనసాగించిన 'భూదాన్' ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని, ఆయన గౌరవార్ధం రెండు తెలుగు రాష్ట్రాలలో 'భూదాన్' యజ్ఞ బోర్డు'లు ఏర్పాటు చేసి ఇంకా మిగిలి ఉన్న భూదాన్ భూములను నిరుపేద ప్రజలకు పంచేందుకు చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాలని కోరుకుందాం.




రచయిత : నీలం రాంబాబు నాయుడు
అధ్యక్షులు : ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండల్, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్.
Phone : 8977247578


## డిజిటల్ అరెస్ట్ స్కామ్ కేసులో నిందితుడు అరెస్ట్

**- రూ.12 లక్షలు, పాస్‌పోర్ట్, ఫోన్ స్వాధీనం**

**- సైబర్ క్రైమ్ డీసీపీ టి. సాయి మనోహర్ వెల్లడి**

**సైబరాబాద్, ఏప్రిల్ 17 (సిటీటైమ్స్):**

సైబరాబాద్ సైబర్ క్రైమ్ విభాగంలో డిజిటల్ అరెస్ట్ స్కామ్‌కు పాల్పడుతున్న సైబర్ మోసగాడిని పోలీసులు అరెస్ట్ చేశారు. డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం, జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన గాజర్ల అవినాష్ (26) డాటా ఎంట్రీ ఉద్యోగం కోసం కాంబోడియాకు వెళ్లాడు. అక్కడికి చేరుకున్న తర్వాత భారత పౌరులను లక్ష్యంగా చేసుకుని 'డిజిటల్ అరెస్ట్ స్కామ్' కాల్స్ చేసే వ్యవస్థీకృత సైబర్ నేరాల్లో పాల్గొనేలా అతడిని బలవంతం చేశారు. అనంతరం అతడు అక్కడే ఉండి మోసపూరిత కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నాడు. చట్ట అమలు సంస్థల అధికారులమని నటిస్తూ బాధితులకు క్రిమినల్ కేసుల్లో ప్రమేయం ఉందని తప్పుగా ఆరోపిస్తూ బెదిరింపు కాల్స్ చేసి, వారి నుంచి డబ్బు బదిలీ చేయించుకునేలా ప్రేరేపించినట్లు వెల్లడించారు. మోసపూరితంగా సంపాదించిన సొమ్మును భారతదేశంలో ఏర్పాటు చేసిన మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా మళ్లించినట్లు తెలిపారు. 2026 జనవరి, ఫిబ్రవరి నెలల్లో సుమారు రూ.24 లక్షల మేర మోసపూరిత లావాదేవీలు జరిపి అనంతరం నగదు ఉపసంహరించినట్లు గుర్తించారు. వచ్చిన సొమ్మును కుట్రదారులు కమీషన్‌గా పంచుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడి వద్ద నుంచి రూ.12 లక్షల నగదు, పాస్‌పోర్ట్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు ఈ నేరంలో తన పాత్రను అంగీకరించినట్లు పేర్కొన్నారు. అదనపు బాధితులను గుర్తించడం, డబ్బు మార్గాన్ని అన్వేషించడం, ఈ అంతర్జాతీయ సైబర్ మోసాల నెట్‌వర్క్‌లో పాల్గొన్న ఇతర సహచరులను గుర్తించి అరెస్ట్ చేయడం కోసం దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులను అవలంబిస్తున్నందున తెలియని కాల్స్, సందేశాలను నమ్మే ముందు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ సూచించారు.



## ప్రతి చిన్నారికి ఉత్తమ విద్య లక్ష్యం







**- సుమీత్ మెహతా**

**- హైదరాబాద్‌లో ఘనంగా 'శిక్షా అవార్డ్స్' వేడుకలు**

**- ఉత్తమ పాఠశాలలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సన్మానం**

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (సిటీటైమ్స్):**

ప్రతి చిన్నారికి ఉత్తమ విద్య అందించడమే లీడ్ గ్రూప్ లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని సంస్థ నిర్వాహకుడు సుమీత్ మెహతా తెలిపారు. లీడ్ గ్రూప్ ఆధ్వర్యంలో దేశంలోని అగ్రగామి స్కూల్ లెర్నింగ్ సిస్టమ్స్ సంస్థగా గుర్తింపు పొందిన ఈ సంస్థ, భాగస్వామ్య పాఠశాలల కోసం నిర్వహిస్తున్న దేశంలోనే అతి పెద్ద స్కూల్ అవార్డుల కార్యక్రమమైన 'శిక్షా అవార్డ్స్ 2025-26' మూడో ఎడిషన్ ఫినాలే సందర్భంగా జాతీయ అవార్డుల దక్షిణ జోనల్ సత్కార వేడుకలను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించింది.

ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా నాణ్యమైన విద్య అందించడంలో విశిష్ట కృషి చేస్తున్న పాఠశాలలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోంది. గ్రాండ్ ఫినాలే కార్యక్రమంలో దక్షిణ భారతదేశం నలుమూలల నుంచి పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుక పరస్పర పరిచయాలు, అనుభవాల పంచుకోలు, గుర్తింపుకు వేదికగా నిలిచింది.

ఈ అవార్డుల కింద దక్షిణ జోన్‌లో సుమారు 63 పాఠశాలలు, 1,200 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. దేశవ్యాప్తంగా 3,000కు పైగా పాఠశాలలు, 22,000 మంది ఉపాధ్యాయులు పాల్గొనడం ద్వారా ఈ కార్యక్రమ విస్తృతి స్పష్టమైంది. జాతీయ గ్రాండ్ ఫినాలేలో 80 పాఠశాలలు, 1,600 మంది ఉపాధ్యాయులు జాతీయ విజేతలుగా నిలిచారు. విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచడంలో చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాలు అందజేశారు.

రాష్ట్ర, జోనల్, జాతీయ స్థాయిల్లో పలు విభాగాల కింద ఉత్తమ పాఠశాలలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఎంపిక చేయడానికి కచ్చితమైన, పద్ధతిగల మూల్యాంకన విధానాన్ని అనుసరించినట్లు నిర్వాహకులు తెలిపారు. దీంతో ఎంపిక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను నిర్ధారించినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సుమీత్ మెహతా మాట్లాడుతూ ఉత్తమ విద్యను అందించేందుకు కృషి చేస్తున్న పాఠశాలలు, ఉపాధ్యాయులను 'శిక్షా అవార్డ్స్' ద్వారా గౌరవించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమ విస్తృతి, ప్రభావం భాగస్వామ్య పాఠశాలలు, ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని అన్నారు. వారు ప్రతి ప్రాంతంలో నాణ్యమైన విద్యకు కొత్త ప్రమాణాలు నెలకొల్పుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఎడిషన్‌తో శిక్షా అవార్డ్స్ విద్యా రంగంలో ప్రభావాన్ని మరింత విస్తరించుకుంటూ పాఠశాలల్లో ఉత్తమత, సహకారం, నిరంతర పురోగతికి దిశానిర్దేశం చేస్తున్నాయని తెలిపారు.




**ఈ మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కళాభవన్ నందు బీసీ రత్న అవార్డు గ్రహీత, సినీ నిర్మాత శృప్పు బిక్షపతి ని సినీ ప్రముఖులు సన్మానించారు.**





## ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వనపర్తి జాగృతి కళాశాల

# విద్యార్థిని కే అపూర్వను సన్మానించిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు బి. శ్రీకాంత్

**వనపర్తి సిటీ టైమ్స్ ఏప్రిల్ 17**

వనపర్తి విద్యా చరిత్రలో జాగృతి కళాశాల అంటేనే ఒక బ్రాండ్. ఏటా ఫలితాల్లో అగ్రస్థానంలో నిలవడం ఆ విద్యాసంస్థకు వెన్నతో పెట్టిన విద్య తాజాగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆ ఒరవడిని కొనసాగిస్తూ, జాగృతి కళాశాల విద్యార్థిని కె. అపూర్వ ఎం.పి.సి (MPC) విభాగంలో 992 మార్కులు సాధించి అసాధారణ రికార్డును నెలకొల్పింది. ఈ అద్భుత విజయంతో అటు కళాశాల ప్రతిష్టను, ఇటు వనపర్తి పట్టణ కీర్తిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లింది.

**గతమే సాక్ష్యం.. జాగృతి అంటేనే 'టాప్' లెవల్!**

వనపర్తి జిల్లాలో ఇంటర్మీడియట్ విద్య అనగానే అందరికీ గుర్తొచ్చే పేరు జాగృతి కళాశాల. గత పదేళ్లుగా ఈ కళాశాల సాధిస్తున్న ఫలితాలను గమనిస్తే, జిల్లా టాపర్లు ఇక్కడి నుంచే రావడం ఒక ఆనవాయితీగా మారింది. కార్పొరేట్ విద్యాసంస్థలకు సవాల్ విసురుతూ, అత్యున్నత ప్రమాణాలతో బోధన అందించడంలో జాగృతి కళాశాల ఎప్పుడూ తన 'లెవల్'ను కాపాడుకుంటూ వస్తోంది. అపూర్వ సాధించిన 992 మార్కులు ఈ కళాశాల విద్యా నైపుణ్యానికి మరో నిలువుటద్దం.

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాలతో ఘన సన్మానం అపూర్వ సాధించిన ఈ మార్కుల పట్ల వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. జాగృతి కళాశాల క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు NSUI నాయకులు బి. శ్రీకాంత్ బృందం అపూర్వ ఇంటికి వెళ్లి ఆమెను శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు. వనపర్తి విద్యార్థులు ఏ రంగంలోనూ తక్కువ కాదని, ముఖ్యంగా జాగృతి వంటి విద్యాసంస్థలు ఉన్నంత కాలం వనపర్తి విద్యా రంగానికి తిరుగులేదు అని అన్నారు

**అధ్యాపకుల శ్రమ.. విద్యార్థిని పట్టుదల:**

జాగృతి కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం నిరంతరం విద్యార్థుల వెంటే ఉంటూ వారిని ప్రోత్సహించడం వల్లే ఈ ఘనత సాధ్యమైందని అపూర్వ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలోనూ ఎంతో మందిని ఇంజనీర్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దిన చరిత్ర ఈ కళాశాలకు ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, శివ, పవన్ మరియు విద్యార్థిని కుటుంబ సభ్యులు అపూర్వను అభినందిస్తూ ఇంకా మంచిగా చదువుకొని భవిష్యత్తులో అత్యుత్తమ స్థాయికి ఎదిగి వనపర్తికి మరియు తల్లిదండ్రులకు కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు





## ఇసుక అక్రమార్కులపై

# అధికారుల ఉక్కుపాదం

### చెన్నూర్ వాగులో పట్టుబడ్డ జెసిబి, ట్రాక్టర్

**వనపర్తి సిటీ టైమ్స్ ఏప్రిల్ 17**

గోపాలపేట మండల పరిధిలోని చెన్నూర్ వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామ పాలనా అధికారి వీఆర్ఓ ఇరుగదిండ్ల సురేష్ కుమార్‌కు అందిన సమాచారం మేరకు, శుక్రవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో చెన్నూర్ వాగు సమీపంలో తహశీల్దార్ ఆదేశాలతో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఎటువంటి అనుమతులు లేకుండా వాగు నుండి జెసిబి ద్వారా ట్రాక్టర్‌లోకి ఇసుకను లోడ్ చేస్తున్నట్లు గుర్తించారు.అధికారులు వాహనాలను నిలిపివేసి పత్రాలను కోరగా, డ్రైవర్ల వద్ద ఎటువంటి అనుమతులు లేవని తేలింది. యజమాని పుల్లయ్య ఆదేశాల మేరకు ఇసుక తరలిస్తున్నట్లు నిందితులు అంగీకరించారు. పట్టుబడిన వారిలో సింగాయిపల్లికి చెందిన జెసిబి డ్రైవర్ పాంపురం రాము (32), గోపాల్‌పేటకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఓర్సు శివకుమార్ (23) ఉన్నారు.విశేషమేమిటంటే, పట్టుబడిన జెసిబి మరియు ట్రాక్టర్‌కు ఎటువంటి రిజిస్ట్రేషన్ నంబర్లు లేకపోవడం గమనార్హం. విఆర్ఓ సురేష్ కుమార్ ఫిర్యాదు మేరకు గోపాలపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

## తెలంగాణలో అత్యధిక జనాభా మాదిగలదే! రాష్ట్రంలో మాదిగల

# జనాభాకను గుణంగా వాటాను కేటాయించాలి!!

- పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ చెప్పిందే ప్రభుత్వ లెక్కల్లో తేలింది
- ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ

**వనపర్తి సిటీ టైమ్స్ ఏప్రిల్ 17**




వనపర్తి పట్టణంలో ఎమ్మార్పీఎస్ విలేకరుల సమావేశం ప్రైవేట్ ఆఫీసులో రాజీవ్ చౌక్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ పద్మ శ్రీ మందకృష్ణ అన్న అనేక సార్లు చెప్పాడు రాష్ట్రంలో అత్యధిక జనాభా మాదిగలదే అని! నిన్న ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన నివేదికలో అదే రుజువైంది

SC రిజర్వేషన్ల వర్గీకరణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసింది. మాదిగల జనాభా కనుగూనంగా 10 నుండి 11 శాతం రిజర్వేషన్ల వాటా దక్కాలని మందకృష్ణ మాదిగ మొదటి నుండి డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ లెక్కలతో మాదిగలకు వర్గీకరణలో అన్యాయం జరిగిన విషయం స్పష్టమైంది. తక్షణమే మాదిగలకు రిజర్వేషన్ల వాటా పెంచాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నాం. మందకృష్ణ మాదిగ వర్గీకరణలో మాదిగలకు న్యాయం చేయాలని మొదటినుండి ఉద్యమిస్తుంటే మాదిగ జాతిలోనే మేధావులమని చెప్పుకుంటున్న కొంతమంది ద్రోహులు మాకు తొమ్మిది శాతం సక్రమమే అని సమర్థించారు ఇప్పుడు జాతికి ఏం సమాధానం చెప్తారు. మాదిగ జాతిలో మేధావులమని చెప్పుకునే నైతిక అర్హత జాతి ద్రోహులకు లేదు. రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు శాసనమండలిలో ఒక్కరు కూడా ప్రాతినిధ్యం లేకుండా, తెలంగాణ రాష్ట్రం నుండి లోక్ సభలో, రాజ్యసభలో మాదిగల ప్రాతినిధ్యం లేకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. మాదిగల జనాభా దామాషా ప్రకారం రాజకీయ, విద్య, ఉద్యోగ,సంక్షేమ రంగాలు అదేవిధంగా నామినేటెడ్ పోస్టుల కేటాయింపుల్లో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నాం.

కేంద్ర ప్రభుత్వం నియమించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల ఉన్నతస్థాయి కమిటీలో సభ్యుడిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి అవకాశం కల్పించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. దేశంలో ప్రధానమంత్రి, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు మొత్తం 26 మంది ఉన్న ఈ ఉన్నత స్థాయి కమిటీలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి అవకాశం రావడం ఇది మందకృష్ణ మాదిగ త్యాగానికి దక్కిన గౌరవం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు మచ్చ తిరుపతి మాదిగ పానగల్ మండల అధ్యక్షులు పేరుమళ్ళ రామకృష్ణ మాదిగ సోషల్ మీడియా నాయకులు వర్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## మల్కాజిగిరి ఫ్యామిలీ కోర్టులో

# కొత్త జడ్జీల బాధ్యతల స్వీకారం

- మేడ్చల్ మల్కాజిగిరి ఫ్యామిలీ కోర్టులో కొత్త జడ్జీల బాధ్యతల స్వీకారం..
- ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్ట్ జడ్జిగా రాచపూడి శ్రీదేవి నియామకం..
- అదనపు ఫ్యామిలీ కోర్ట్ జడ్జిగా కె. ఉమాదేవి బాధ్యతల స్వీకారం..
- శుక్రవారం అధికారికంగా విధుల్లో చేరిక..

**కుషాయిగూడ, ఏప్రిల్ 17(సిటీ టైమ్స్):**

మేడ్చల్ మల్కాజిగిరి ఫ్యామిలీ కోర్టులో కొత్తగా నియమితులైన న్యాయమూర్తులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హానరబుల్ ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్ట్ జడ్జిగా రాచపూడి శ్రీదేవి, అదనపు ఫ్యామిలీ కోర్ట్ జడ్జిగా కె. ఉమాదేవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇద్దరు జడ్జీలను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కోర్టు వ్యవహారాలు సమర్థవంతంగా సాగేందుకు తమవంతు సహకారం అందిస్తామని బార్ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రత్తయ్య, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు హరికృష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలు ప్రసన్న, సంయుక్త కార్యదర్శి రవి శంకర్, మహిళా సంయుక్త కార్యదర్శి జలజ, కోశాధికారి పుణ్యరాజు, లైబ్రరీ సెక్రటరీ సాయినాథ్ గౌడ్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ పవన్ కుమార్ బిఎన్, లేడీ రిప్రెజెంటేటివ్ సుజాత, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నవనీతతో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు బద్రీనాథ్, రాకేష్ ఎన్, నరేందర్, నరేష్, శోభా రాణి, విమల తదితరులు పాల్గొన్నారు.





## మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంపై

# నేడు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీ

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా

**వనపర్తి సిటీ టైమ్స్ ఏప్రిల్ 17**

మూడు దశాబ్దాలుగా మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదించే విషయంలో కాంగ్రెస్ రాజకీయాలను ఎండగడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో నారీ శక్తివందన్ అధినియమ్ పేరుతో ఈనెల 16,17 మరియు 18 తేదీలలో ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలో మహిళా రిజర్వేషన్ 33% బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిన సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ ఆధ్వర్యంలో నిన్న ఏప్రిల్ 16 న కళాశాల విద్యార్థినిలు మరియు మహిళల సంతకాల సేకరణ, వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన మాట్లాడుతూ మహిళా బిల్లు పార్లమెంటు ఉభయ సభలలో ఎలాంటి ఆటంకం లేకుండా ఆమోదం పొందాలని శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, ఏప్రిల్ 18 శనివారం రోజు విద్యార్థినులు మహిళలతో సంయుక్తంగా పెద్ద ఎత్తున 33%మహిళా రిజర్వేషన్ బిల్లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం మరియు చారిత్రాత్మక మహిళా బిల్లు ద్వారా 2029లో శాసనసభ మరియు పార్లమెంటులో 33%రిజర్వేషన్ ద్వారా చట్టసభలలో మహిళలకు అవకాశం కల్పిస్తూ మహిళా సాధికారతకు అంకురార్పణ వేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ బిజెపి జిల్లా కార్యదర్శి సరోజ నారీ శక్తివందన్ అధినియమ్ జిల్లా కమిటీ సభ్యులు కవిత స్వాతి రెడ్డి కొమ్ము శ్రీనివాసులు నల్లవోతుల అరవింద్ మరియు మహిళా మోర్చా సభ్యురాలు అర్చన తదితరులు పాల్గొన్నారు








సిటీటైమ్స్
www.citytimesnews.com
GENERAL NEWS
epaper.citytimesdaily.com



## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో
# రక్తదాన కార్యక్రమం

**వనపర్తి సిటీ టైమ్స్ ఏప్రిల్ 17**

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ మోజర్ల కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరవ రోజు రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వనపర్తి రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వెన్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బేబీ రాణి మరియు పి. గజానంద్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. శ్రీ పి.గజానంద్ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం ఎంతో కీలకమని విద్యార్థులు మరియు గ్రామస్తులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వనపర్తి గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి రక్తదానం చేయడానికి ఆరోగ్యంగా ఉండటం, తగిన బరువు మరియు సరిపడ హీమోగ్లోబిన్ స్థాయి ఉండటం అవసరమని విద్యార్థులకు మరియు గ్రామస్తులకు సూచించారు. ఈ శిబిరంలో విద్యార్థులు, గ్రామస్తులు 110 యూనిట్ల రక్తాన్ని దానం ప్రశంసినీయం. వీరికి కళాశాల తరపు నుంచి గుడ్డు, అరటిపండు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, ఉప సర్పంచ్ సుజాత ఆనంద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్‌లో భారీ
# అభివృద్ధి పనులకు శ్రీకారం

**- మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆర్ఓబి, 4-లైన్ రోడ్డు ప్రారంభం**

**హైదరాబాద్, ఏప్రిల్ 17,(సిటీ టైమ్స్ ):**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు & శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కలిసి పలు కీలక ప్రాజెక్టులను ప్రారంభించారు. ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తో కలిసి శాస్త్రిపురంలో రూ.71 కోట్ల వ్యయంతో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబి)ను శుక్రవారం ప్రారంభించారు. ఈ ఆర్ఓబి ప్రారంభంతో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయని అధికారులు తెలిపారు.అదే విధంగా ఫలక్‌నుమా బస్ డిపో నుండి మైలార్ దేవ్‌పల్లి వరకు నిర్మించిన 490 మీటర్ల పొడవైన 4 లైన్ల రోడ్డును కూడా మంత్రి ప్రారంభించారు. ఈ రహదారి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించడంతో పాటు ప్రాంత అభివృద్ధికి దోహదం చేయనుంది.మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. "రాజేంద్రనగర్ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ట్రాఫిక్ సమస్యలను తగ్గించడం, ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం మా ప్రధాన లక్ష్యం. ఇలాంటి మౌలిక వసతుల ప్రాజెక్టులు నగర అభివృద్ధికి దోహదం చేస్తాయి. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్ , జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ , జాయింట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్ రత్నాకర్, ఎస్.ఇ మోహన్ రెడ్డి, డీఈఈ సంపత్ తదితరులు పాల్గొన్నారు.









# ఆర్టిజన్ల న్యాయమైన హక్కులకై భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుంది

**- బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి**

**వనపర్తి సిటీ టైమ్స్ ఏప్రిల్ 17**

వనపర్తి డివిజన్ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8న ప్రారంభమైన నిరవధిక సమ్మెకు మద్దతుగా బిజెపి పార్టీ నాయకులు సమ్మెలో పాల్గొనడం జరిగింది.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి డివిజన్ విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు

1. ఆర్టిజన్ ఎంప్లాయిస్ కు APSEB రూల్స్ అమలు
2. విద్యార్హతను బట్టి ఆర్టిజన్స్ కు కన్వర్షన్
3. TGSPDCL,TGNPDCL లో ఆన్ లైన్ వర్కర్లను ఆర్టిజన్ గా విలీనం
4. 04.12.2016 తేదీ కంటే ముందు అన్ని అర్హతలు ఉండి ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు విధానంలో కొనసాగుతున్న వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలని
5. పీస్ రేట్ కార్మికులను GO. 11 ప్రకారం కనీస వేతనం చెల్లింపు
6. 2026 PRC వేతన అమలుకై

గత పది రోజులుగా వనపర్తి డి ఈ పరిధిలో 177 ఆర్టిజన్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న డిమాండ్ వారికి దక్కాల్సిన గౌరవమని వాటిని వెంటనే పరిష్కరించాలని 2023 శాసనసభ ఎన్నికలకు ముందు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధర్నాలు,సమ్మెలు చేస్తున్న వారినుద్దేశించి రేవంత్ రెడ్డి వీటిని పరిష్కరించడం ఒక టీ తాగిన సమయం కాదని గొప్పగా చెప్పాడని మరి నేటికీ అనేక ప్రభుత్వ విభాగాల ఉద్యోగులు ప్రభుత్వం మీద నమ్మకం పోయి ధర్నాలు రాస్తారోకోలు సమ్మెలకు దిగుతున్నారని మరి రేవంత్ రెడ్డికి ఇప్పటిదాకా చాయ్ తాగే సమయం రాలేదా అని ప్రశ్నించారు.
వాస్తవానికి విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు కోరుతున్న దాంట్లో సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఒకరకవేతనం ప్రభుత్వ ఉద్యోగులకు ఒకరక వేతనం చెల్లించడం ఎంతవరకు సమంజసం అని వైద్యారోగ్య, పోలీసు మరియు విద్యుత్ విభాగాలు అత్యవసర పరిస్థితులలో కుటుంబాన్ని వదిలి పనిచేస్తారని మరి అత్యవసర కార్మికులు పది రోజులుగా నిరవధిక సమ్మెలో ఉంటే ప్రభుత్వం కల్లు తాగి నిద్రపోయిందా అనే అనుమానం వస్తుందని వనపర్తిలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, స్పోర్ట్స్ చైర్మన్ శాసనసభ్యులు మరియు పార్లమెంటు సభ్యులు అందరూ కాంగ్రెస్ పార్టీ వారు ఉన్నా మరి ఒకరు కూడా సమ్మె చేస్తున్న కార్మికుల వైపు కన్నెత్తి చూడక పోవడం శోచనీయమని ఆర్టిజన్ల నిరవధిక సమ్మెకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు పూర్తిగా మద్దతు తెలుపడం జరిగిందని వారి ఆదేశాల మేరకే జిల్లా వ్యాప్తంగా విద్యుత్ ఆర్టిజన్ల కార్మికుల నిరవధిక సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొని మద్దతు పలుకుతున్నామని వారి న్యాయమైన డిమాండ్లు సాధించే వరకు భారతీయ జనతా పార్టీ వారికి పూర్తిగా మద్దతుగా ఉంటుందని తెలపారు
కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలంటే బ్యాంక్ గ్యారంటీ తో పాటు అగ్రిమెంట్ చేసుకోవాలి





**- బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్ చేయని రైస్ మిల్లుకు ధాన్యం కేటాయించే ప్రసక్తే లేదు**

**- కేటాయించిన మిల్లులోనే ధాన్యం దించుకోవాలి వేరే చోట దించితే చర్యలు ఉంటాయి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి సిటీ టైమ్స్ ఏప్రిల్ 17**

రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలంటే 10 శాతం బ్యాంకు గ్యారంటీ తో పాటు అగ్రిమెంట్ చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మిల్లర్లకు సూచించారు శుక్రవారం సాయంత్రం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కోట్లాది రూపాయల వరి ధాన్యం మిల్లులకు అడ్వాన్సుగా ఇస్తుందని అలాంటప్పుడు మిల్లర్లు కేటాయించే ధాన్యంలో 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని అదే విధంగా అగ్రిమెంట్ చేసుకోవాలని సూచించారు. బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లులకు ధాన్యం కేటాయించబడదని స్పష్టం చేశారు. రబీ సీజన్ లో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని, త్వరలో కొనుగోలు ప్రారంభించి బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన మిల్లులకు ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలిపారు ఇప్పటి వరకు కొంత వరకు బ్యాంకు గ్యారంటీ ఇచ్చారని అయితే ఇచ్చిన గ్యారంటికి తగ్గ వడ్లు మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు. గతంలో డిఫాల్ట్ అయిన మిల్లులు త్వరగా క్లియర్ చేసుకొని ధాన్యం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మరికొంత గడువు ఇచ్చిందని, గత సీజన్ కు సంబంధించి పెండింగ్ బియ్యం త్వరగా ఎఫ్.సి.ఐ కి అప్పగించాలని తెలియజేశారు. ఇప్పటి వరకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వని రైస్ మిల్లులు త్వరగా బ్యాంకు గ్యారెంటీ, అగ్రిమెంట్ ఇచ్చి వడ్లు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.
అదనపు కలెక్టర్ రెవెన్యూ టి. వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై ఆంజనేయులు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మిల్లర్లు పాల్గొన్నారు.



## గారరాజు ను సన్మానించిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు
# డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు

**మహబూబాబాద్ జిల్లా (తొర్రూర్ )**
**సిటీ టైమ్స్ ఏప్రిల్ 18:-**

శుక్రవారం నాడు స్థానిక మున్సిపల్ కేంద్ర లో మహబూబాబాద్ జిల్లా ర్యాంకు సాధించిన గార రాజు ను ఈరోజు విశ్రాంతి భవనం లో హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా తొర్రూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి మంగళపల్లి హుస్సేన్ చేతుల మీదుగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మంచి మార్కులు పొందిన రాజును శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించారు.
ఈ సందర్భంగా డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు అందరు కూడా ఆత్మవిశ్వాసంతో ఇష్టపడి చదివితే మంచి మార్కులు సాధించవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పల్లెలో రమేష్. కృష్ణ ప్రసాద్.జిల్లా కమిటీ సభ్యులు వీరస్వామి. దేవేందర్. మనీ చరణ్. తదితరులు పాల్గొన్నారు.









# గోల్డెన్ అవర్ స్పందనతో ప్రాణాల రక్షణ సాధ్యం ఐజీపీ డా,గజరావు భూపాల్

- ప్రమాద సమయంలో తొలి గంటే ప్రాణాలకు కీలకం
- డ్రైవర్లకు కంటి పరీక్షల ద్వారా భద్రతకు మరింత బలం
- వాహన డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు,సి.పి.ఆర్ పై శిక్షణ
- డ్రైవర్లే ప్రాణదాతలు వాహనం నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించకండి

**వనపర్తి క్రైమ్ సిటీ టైమ్స్ 17**

వనపర్తి జిల్లా కొత్తకోట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తకోట పట్టణంలోని ATR కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐజీపీ డా. గజరావు భూపాల్ ఐపీఎస్. హాజరై, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,వనపర్తి ఇంచార్జి ఎస్పీ డా. వినీత తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంబించి మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, అంబులెన్స్ డ్రైవర్లు, ఆటో, లారీ, డీసీఎం డ్రైవర్లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువత, విద్యార్థులకు 1000 మందికి నిపుణులచే గోల్డెన్ అవర్ సమయంలో ఎలా స్పందించాలి, ప్రాథమిక చికిత్స ఎలా అందించాలి, బాధితులను ఎలా తరలించాలి వంటి అంశాలపై నిపుణులైన డాక్టర్లచే సమగ్ర శిక్షణ అందించారు.

అనంతరం డ్రైవర్లకువాహన డ్రైవర్లకు సీపీఆర్ శిక్షణ మరియు కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ప్రతిజ్ఞ చేయించారు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన నియమాలను వివరించారు.

ఈ సందర్భంగా ఐజీపీ డా, గజరావు భూపాల్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే తొలి గంటను 'గోల్డెన్ అవర్' అంటారు. ఈ సమయంలో సరైన చికిత్స అందితే ప్రాణాలను కాపాడటం సాధ్యం అవుతుంది. ప్రతి పౌరుడు ప్రాథమిక సహాయం, బాధితులను సురక్షితంగా తరలించే విధానంపై అవగాహన కలిగి ఉండాలి. ప్రజల సహకారం లేకుండా రోడ్డు భద్రత లక్ష్యాలు సాధ్యం కావు. ఈ శిక్షణలు ప్రాణాలను రక్షించే శక్తిని సమాజానికి అందిస్తాయి. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో సుమారు 50 శాతం మృతి చెందిన వారు ద్విచక్ర వాహనదారులేనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం ప్రాణాలను కాపాడే అత్యంత సరళమైన కానీ కీలకమైన భద్రతా చర్య అని పేర్కొన్నారు. అలాగే, కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు. ఇటీవల జరిగిన ప్రమాదాల్లో అధికంగా 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతే ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు అయిన యువతను రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. దీర్ఘదూర ప్రయాణాల కోసం ద్విచక్ర వాహనాల కంటే సురక్షితమైన ఇతర రవాణా మార్గాలను ఎంచుకోవాలని సూచించారు



ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ..రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. గోల్డెన్ అవర్ సమయంలో సమయానికి స్పందిస్తే ప్రమాదాల తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చు. ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు గ్రామ స్థాయి వరకు విస్తరించి, అవగాహనను పెంపొందించడం అత్యంత అవసరం

ఈ సందర్భంగా ఇంచార్జి ఎస్పీ డా. వినీత్ మాట్లాడుతూ.. డ్రైవర్లు, యువత, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చు. భద్రతా నియమాలు పాటించడం, అప్రమత్తంగా ఉండడం ద్వారా ప్రమాదాలను ముందుగానే నివారించవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ సంస్కృతి పెంపొందించడమే లక్ష్యమని ఈ గోల్డెన్ అవర్ స్పందన శిక్షణ కార్యక్రమం ప్రజల్లో బాధ్యతను పెంపొందిస్తూ, రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించే దిశగా ఒక కీలక ముందకు సాగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు వనపర్తి డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ నాయక్, వనపర్తి DMHO, కొత్తకోట మున్సిపల్ చైర్మన్,పోతులపల్లి అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్,పల్లవి,మదనాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రశాంత్, కొత్తకోట సీఐ, రాంబాబు, వనపర్తి సిఐ రత్నం ఆత్మకూరు, శివకుమార్, కొత్తకోట ఎస్సై, శివానందం, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, ప్రజా ప్రతినిధులు యువకులు, విద్యార్థులు, డ్రైవర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# వారంలో ఒకరోజు డ్రై డే తప్పనిసరి డిసి శ్రీహరి

- కాప్రా కేసీఆర్ కాలనీలో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం..
- డిసి శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహణ..
- డీఈ రవీందర్, ఏఈ డి.రమేష్, సిబ్బంది పాల్గొన్నారు..
- ప్రతి వారం ఒకరోజు డ్రై డే పాటించాలని సూచన..
- పరిశుభ్రతతోనే డెంగ్యూ, మలేరియా నియంత్రణ..
- కూలర్ నీటిని తరచుగా మార్చుకోవాలని అవగాహన..
- ఇండ్లలో కూలర్ల పరిశీలన, లార్వా తొలగింపు..

**కాప్రా ఏప్రిల్ 17, (సిటీ టైమ్స్ ):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిసరాల పరిశుభ్రతతోనే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నియంత్రించవచ్చని డిసి శ్రీహరి తెలిపారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కేసీఆర్ కాలనీలో శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని డిసి శ్రీహరి, డీఈ రవీందర్, ఏఈ డి.రమేష్, ఎంటమాలజీ శానిటేషన్ సిబ్బంది కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా డిసి శ్రీహరి మాట్లాడుతూ ప్రతి వారం ఒకరోజు "ఫ్రైడే డ్రై డే"గా పాటిస్తూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చని తెలిపారు. అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి.రమేష్ మాట్లాడుతూ వేసవిలో చల్లదనం కోసం కూలర్లు ఎక్కువగా వినియోగించే నేపథ్యంలో, కూలర్లలోని నీటిని రోజు విడిచి రోజు మార్చుకోవాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా దోమల పెరుగుదలను తగ్గించి వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం అధికారులు కాలనీలోని పలు ఇండ్లను పరిశీలించి కూలర్లలో ఉన్న లార్వాను తొలగించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఎస్ఎస్ సుదర్శన్, ఎంటమాలజీ, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# జిహెచ్ఎంసీలో కొత్తగా లక్ష స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలి: కమిషనర్ ఆర్.వి.కర్ణన్

**హైదరాబాద్, ఏప్రిల్ 17, (సిటీ టైమ్స్ ):**

జీహెచ్ఎంసీ పరిధిలో కొత్తగా లక్ష స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో యు.సి.డి అదనపు కమిషనర్ శంకరయ్య, 30 మంది ప్రాజెక్ట్ అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... 99 డేస్ ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి సర్కిల్ లోని ప్రాజెక్టు అధికారి 10 వేల కొత్త మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి రిసోర్స్ పర్సన్ (ఆర్.పి) 250 మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ మాసంలో ప్రతి ఆర్.పి 100 కొత్త మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు.

# అన్నదానం.. ఎంతో పుణ్యకార్యం



**భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు**

**హైదరాబాద్, ఏప్రిల్ 17, (సిటీ టైమ్స్ ):**

ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని భజరంగ్సే న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. పవిత్రమైన అమవాస్య సందర్భంగా శుక్రవారం కోఠి రాణి పార్కు, నల్లపోచమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నవగ్రహ హోమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నార్తులకు, నిరుపేదలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించేందుకు భజరంగ్ సేన అందుబాటులో ఉంటుందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అలాంటిది పదిమందికి పంచిపెట్టడమే మహాదానమని అన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, ప్రభు, నందు, శ్రీనివాస్ సంఘం, కొండారెడ్డి, భక్తులు. తదితరులు పాల్గొన్నారు. అన్నదాతలకు భక్తులు దైవ ఆశీస్సులతో పాటు ఆశీర్వాదం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళలకు ఉచిత విద్యను అందించండి

**తెలంగాణ రాష్ట్ర విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ**

**హైదరాబాద్, ఏప్రిల్ 17, (సిటీ టైమ్స్ ):**


కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం బేటి బచావో.. బేటి పడావో పథకం ద్వారా మహిళలకు ఉచిత విద్యను అందించాలని తెలంగాణ రాష్ట్ర విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం కాచిగూడలో విద్యార్థినీలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు సరే.. మంత్రివర్గంలో 33 శాతం మహిళలకు చోటు కల్పించాలని అన్నారు. నామినేటేడ్ పదవులు, పార్టీల అధ్యక్షపదవులు, ఉద్యోగాల్లో 33శాతం అవకాశాలు ఇవ్వాలని, అప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. కేవలం రాజకీయ లబ్దికోసమే మహిళా బిల్లు అంటే మహిళలు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా ఏదని, సామాజిక న్యాయం ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. పేదరికంతో ఉన్నత విద్యను అభ్యసించలేక ఎంతో మంది విద్యార్థినీలు చదువును మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు ఎంత వరకు చదువుకుంటే అంత వరకు. ఏది చదువుకుంటే అందులో ఉచిత విద్యను అందించాలని అప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నేతలు, విద్యార్థినీలు మహేశ్వరి, దివ్యజ్యోతి, గాయాత్రి, లావణ్య, హారిక, ప్రణీత, శ్రీవర్షిని, తదితరులు పాల్గొన్నారు.





ఆర్యవైశ్య సంఘం ఖైరతాబాద్ వారి ఆధ్వర్యంలో పి.జే.ఆర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో 60 వ శుక్రవారం అమావాస్య రోజున అన్న ప్రసాద కార్యక్రమ న్ని ఖైరతాబాద్ లైబ్రరీ చౌరస్తా (బడా గణేష్ )వద్ద నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి.జే.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్ పి విజయ రెడ్డి ముఖ్య అతిధి గా విచ్చేసి అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఆర్యవైశ్య సంఘం సభ్యులతో పాటు ఇతరులు పాల్గొన్నారు.
(ఖైరతాబాద్, సిటీటైమ్స్)

## ప్రభుత్వ ఉద్యోగిఅయి అక్రమ రేషన్ కార్డు వినియోగం పై కలెక్టర్,డీఈఓ కు ఫిర్యాదు



**వనపర్తి సిటీ టైమ్స్ ఏప్రిల్ 17**

జిల్లా కేంద్రంలో విద్యాశాఖ లో టీచర్ ఉద్యోగం చేస్తూ....అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న అక్రమంగా రేషన్ కార్డును వినియోగిస్తూ.. సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఉదాంతానికి సంబంధించి ప్రభుత్వ ఉద్యోగి, వారి కుటుంబ సభ్యులపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కు జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ ఘనీ కి మహమ్మద్ ఖలీల్ ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల ప్రకారం... వనపర్తి పట్టణంలో రాంనగర్ లో నివసిస్తున్న సిల్మర్తి అంజనేయులు అనే వ్యక్తి భార్య మదనపురం మండలం దుప్పల్లి గ్రామంలో ఉపాధ్యాయురాలుగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ... ప్రభుత్వానికి సంబంధించిన బెనిఫిషర్ ని పొందుతూ, కొన్ని ఏళ్ల పాటుగా అక్రమ రేషన్ కార్డు ను వినియోగిస్తూ... అధికారులను, సభ్య సమాజాన్ని ప్రత్యక్షంగా మోసం చేస్తున్నారని ఆరోపించారు. నిరుపేదలకు రావాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థను కూడా అన్నీ తెలిసి మోసం చేస్తుండడం అత్యంత బాధాకరమన్నారు. సమాజంలో ఆయన కూడా ఓ వృత్తిపరంగా జర్నలిస్టుగా, ప్రైవేటు ఉద్యోగిగా చెప్పుకుంటూ పబ్బం గడుపుతూ... ప్రభుత్వాన్ని మోసగించే ప్రయత్నం చేయడం సరైనది కాదన్నారు. ఇట్టి విషయంపై ఫిర్యాదారుడు జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారికి, ఎమ్మార్వోకు, అలాగే పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఉన్నతాధికారులు సరైన విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుల కోరినట్లు తెలిపారు

---

**రాష్ట్రంలో 5వ ర్యాంక్, ఉమ్మడి మహబూబ్ నగర్ లో రెండవ ర్యాంక్ ఇంటర్ BIPC లో 993 అత్యుత్తమ మార్కులు సాధించినందున వనపర్తి పట్టణం 25 వ వార్డుకు చెందిన జాగృతి కళాశాల విద్యార్థిని అర్చన ని తల్లి తండ్రులకు సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిరే రాములు**

**వనపర్తి సిటీ టైమ్స్ ఏప్రిల్ 17**

**జాగృతి జూనియర్ కాలేజీ మేనేజ్మెంట్ సభ్యులు డాక్టర్ అంబటి వినోద్ కుమార్, బి భాస్కర్ లతో కలిసి అర్చన విద్యార్థికి శాలువాతో సన్మానం చేసి, స్వీట్ ఇవ్వడం జరిగింది. భవిష్యత్ లో ఎన్నో ఉన్నత స్థానాలు సాధించాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం వినోద్ యాదవ్, రఘు, ఉదయ్, అఖిల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.**





## దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న
# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి**

**తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**

**మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధికారులకు వినతిపత్రాలు**

**మహబూబాబాద్ జిల్లా**
**(తొర్రూర్ )సిటీ టైమ్స్ ఏప్రిల్ 18:-**



పరిష్కారమే లక్ష్యంగా ఈ రోజు తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ & పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా *తొర్రుర్ డివిజన్ ఆర్డీవో G. గణేష్‌కు వినతిపత్రం అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి , సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసుల ఉద్యోగ నియామక సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. త్వరలో జనాభా లెక్కల కార్యక్రమం ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తోరూర్ రెవిన్యూ డివిజన్ అధికారి శ్రీ. జి. గణేష్ వినతి పత్రం అందజేస్తున్న TGE JAC బృందం. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు, తహసిల్దార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అనిల్ , తపస్ జిల్లా బాధ్యులు బింగోని బాలరాజు, ఎనగాండ్ల నాగిరెడ్డి, భోగనవత, పులుగుజ్జ యాకయ్య, తొర్రూరు మండల అధ్యక్షులు మెరుగు రమేష్, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, గౌరవ అధ్యక్షులు తెమడ హరిబాబు, నెల్లికుదురు మండలం ప్రధాన కార్యదర్శి చెన్నోజు కళ్యాణ్,
తాసిల్దారుల సంఘం మానుకోట జిల్లా అధ్యక్షులు కె.అనిల్ కుమార్, రెవిన్యూ డివిజన్ కార్యాలయం సిబ్బంది విక్రం, వెంకటేష్,అనిల్, నవీన్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు అనుమల సుధాకర్ , లాడే మహేందర్, అశోక్ మాలి, నరసయ్య, కక్కర్ల రామ్మూర్తి, పొన్నోజు అశోక్ GPO ల సంఘం మండల అధ్యక్షులు బండి విజయ్ కుమార్ , రవి, నారాయణ, జానీ వెంకన్న, అచ్చయ్య, సుధాకర్, రమేష్,లావణ్య
తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ డీడ్లతో వ్యాపారం...పోలీసుల
# దాడిలో బయటపడిన మోసం

**- కీసరలో భారీ రియల్ ఎస్టేట్ మోసం కేసు బట్టబయలు..**
**- రాంపల్లి దయానంద నగర్‌లో ప్లాట్‌పై వివాదం..**
**- ముగ్గురు నిందితులు అరెస్ట్, కోర్టులో హాజరు..**
**- అసలు యజమాని పేరుతో నకిలీ రిజిస్ట్రేషన్..**
**- ఫేక్ పత్రాలతో పలువురికి భూముల అమ్మకం..**
**- మిగతా నిందితులు పరారీ, పోలీసుల గాలింపు..**



**కీసర, ఏప్రిల్ 17 (సిటీ టైమ్స్):**

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ రియల్ ఎస్టేట్ మోసం కేసు వెలుగులోకి వచ్చింది. రాంపల్లి దయానంద నగర్ ఆఫీసర్స్ కాలనీలోని ఓ ప్లాట్ విషయంలో జరిగిన ఈ మోసానికి సంబంధించి ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ప్లాట్ నెం.235 (సర్వే నంబర్లు 263/పార్ట్ & 264, విస్తీర్ణం 200 చదరపు గజాలు) అసలు యజమాని గంగాధర వీరయ్య కాగా, ఆయన ఈ స్థలాన్ని తన కూతురు లీలావతికి గిఫ్ట్ డీడ్ ద్వారా బదిలీ చేశారు. అనంతరం లీలావతి 2022 మార్చి 29న గంగి మల్లేష్‌కు ఈ స్థలాన్ని విక్రయించగా, ఆయన కాంపౌండ్ వాల్ నిర్మించి స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ స్థలంపై బెదిరింపు కాల్స్ రావడంతో గంగి మల్లేష్ కీసర పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణలో భారీ మోసం బయటపడింది. ప్రధాన నిందితుడు నాంపల్లి ప్రభాకర్ రెడ్డి (ఎ1) అసలు పత్రాలు దొరకడంతో తన సహచరులు గుడిబాటి రమేష్ రెడ్డి (ఎ3), తుమ్మల మధుకర్ రెడ్డి (ఎ4)లతో కలిసి కుట్ర పన్ని, అసలు యజమాని స్థానంలో నచ్చు రామస్వామి (ఎ2)ను చూపిస్తూ 2004లో నకిలీ రిజిస్ట్రేషన్ చేయించారు. తదుపరి ఆ నకిలీ పత్రాల ఆధారంగా పలువురికి భూమిని విక్రయిస్తూ భారీగా డబ్బులు సంపాదించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఎ1 నాంపల్లి ప్రభాకర్ రెడ్డి, ఎ3 గుడిబాటి రమేష్ రెడ్డి, ఎ4 తుమ్మల మధుకర్ రెడ్డి లను శుక్రవారం అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. మిగతా నిందితులు పరారీలో ఉండగా, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. భూములు కొనుగోలు చేసే ముందు అసలు పత్రాలను పూర్తిగా పరిశీలించాలని, పాత రిజిస్ట్రేషన్లు, యజమాని వివరాలను ధృవీకరించాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కీసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు తెలిపారు.

---

# వారంలో ఒకరోజు డ్రై డే తప్పనిసరి: డీసీ అల్లూరి వాణి రెడ్డి

**- ఘట్కేసర్ నాగారం వార్డులో దోమల నివారణ అవగాహన కార్యక్రమం..**
**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ..**
**- ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" పాటించాలని సూచన..**
**- డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి పిలుపు..**

**ఘట్కేసర్ ఏప్రిల్ 17,(సిటీ టైమ్స్):**

ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం వార్డులో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలను వేగవంతం చేశారు. మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా నాగారం డివిజన్ పరిధిలోని అరవింద్ నగర్, దాయారకుంట ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ద్వారా దోమ గుడ్డు నుంచి లార్వా దశ వరకు దోమ ఎలా రూపుదిద్దుకుంటుందో మొబైల్ వీడియోలు, ఫ్లిప్ బుక్స్ ద్వారా వివరించారు. ఎంటమాలజీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి తొలగిస్తూ ప్రజలకు సూచనలు అందించారు. ముఖ్యంగా ఓవర్ హెడ్ ట్యాంకులు, డ్రమ్ములు, కూలర్లు, పాత టైర్లు, పూల కుండీలు, కొబ్బరి బొండాలు వంటి ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే కాలనీలు, బస్తీలు, గేటెడ్ కమ్యూనిటీలలో కాలనీ సంక్షేమ సంఘాలు, మహిళా సంఘాలు, ఎంఎంసీ అధికారుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి మాట్లాడుతూ దోమల నివారణ ప్రతి పౌరుని బాధ్యత అని, దోమల రహిత నగర నిర్మాణానికి వారంలో ఒకరోజు "ఫ్రైడే డ్రై డే"గా పాటించి ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈఈఎస్‌డబ్ల్యూ ఎం శ్రీనివాస్, ఏఈ బి చంద్రశేఖర్, ఎస్ఎస్ఈఎస్, డబ్ల్యూఈఎస్, ఎంటమాలజీ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





# బాయిల్డ్ రైస్ సేకరించండి

<u>న్యూఢిల్లీ, సిటీ టైమ్స్</u>

యాసంగి పంటకు సంబంధించి తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) బాయిల్డ్ రైస్ సేకరించాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ధాన్యం యాసంగి పంట బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు తెలంగాణ అనుకూలమని... కేంద్రమంత్రికి తెలియజేశారు. గత ఆరు యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందని చెప్పారు. ఇవాళ మంత్రి ఉత్తమ్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర మంత్రి జోషిని కలిశారు.దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్‌కు భారీ డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో ఈ యాసంగి సీజన్‌లో 90 ఎల్ఎంటీ ధాన్యం ఉత్పత్తి అవుతుందని వివరించారు.

**సరఫరాకు సిద్ధంగా ఉన్నాం - కేంద్రమంత్రితో సీఎం రేవంత్**

యాసంగి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలంగా ఉంటుందని సీఎం రేవంత్ వివరించారు. అందువల్ల యాసంగి పంటకు సంబంధించి మొత్తం 30 ఎల్ఎంటీ బాయిల్డ్ రైస్ (5 శాతం నూకతో), 5 ఎల్ఎంటీ రా రైస్ (10 శాతం నూకతో) సరఫరా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రికి చెప్పారు.అయితే బాయిల్డ్ రైస్ సరఫరాకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదనకు కేంద్ర మంత్రి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారని తెలంగాణ సీఎంవో కార్యాలయం ప్రకటన చేసింది.

2014-15 వర్షాకాలం పంట అదనపు లెవీ సేకరణకు సంబంధించిన రూ. 1,468.94 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు తాము చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కోరారు.పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు గాను పోషకాహార బియ్యాన్ని పాఠశాలలు, వసతిగృహాలు, ఐసీడీఎస్ పరిధిలో పంపిణీ చేసేవారని, ఇటీవల దానిని నిలిపివేశారని పేర్కొంటూ వెంటనే పునఃప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

201415 వర్షాకాలం పంట అదనపు లెవీ సేకరణకు సంబంధించిన రూ.1,468.94 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు తాము చెల్లింపులు చేస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలియజేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు గానూ పోషకాహార బియ్యాన్ని పాఠశాలలు, వసతిగృహాలు, ఐసీడీఎస్‌ల పరిధిలో పంపిణీ చేసేవారని... ఇటీవల దానిని నిలిపివేసినందున వెంటనే దానిని పునః ప్రారంభించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ సింగ్, కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ అధికారులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో పాడి ధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి తెలంగాణకు రూ.1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు' అని తెలిపారు.కాగా, ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి దురుద్దేశం లేదు

<u>హైదరాబాద్, సిటీ టైమ్స్</u>

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీ వేదికగా మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు.గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు , పునరుద్ధరణ పనులపై తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ఈనెల 20వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి తాను స్వయంగా మేడిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఢిల్లీలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో భేటీ అయిన మంత్రి, ప్రాజెక్టు తాజా పరిస్థితిపై సుదీర్ఘంగా చర్చించారు.

గోదావరి నదికి వరదలు వచ్చేలోగానే మేడిగడ్డ వద్ద సాయిల్ టెస్టింగ్ (మట్టి పరీక్షలు) పూర్తి చేసి, అవసరమైన కొత్త డిజైన్లను రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చే మార్గదర్శకాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా, మేడిగడ్డ డ్యామేజీకి సంబంధించి జరిగే సాయిల్ టెస్ట్ , డిజైన్ల ఖర్చును ప్రభుత్వం భరించబోదని, ఆయా కాంట్రాక్ట్ సంస్థలే భరించాల్సి ఉంటుందని మంత్రి తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. "బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. దాదాపు 97 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి దీనిని నిర్మించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కోసం ఏటా 10 వేల కోట్ల రూపాయల వడ్డీ కట్టాల్సి వస్తోంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆరుగురు సజీవ దహనం

<u>బెంగళూరు, సిటీ టైమ్స్</u>

కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టైరు పేలి ఓ కారు బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఆ మంటలు వేగంగా కారుకు కూడా వ్యాపించాయి. మంటల్లో కాలి ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన యాదగిరి జిల్లాలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శుక్రవారం ఉదయం ఓ ప్రైవేట్ బస్సు కలబురగి నుంచి బెంగళూరు వెళుతోంది. మరో వైపు ఓ కారు యాదగిరి నుంచి రాయచూరు వెళుతోంది. యాదగిరి దగ్గర కారు ప్రమాదానికి గురైంది.

హైవేపై వేగంగా దూసుకు వెళుతున్న కారు టైర్ పేలింది. దీంతో అదుపుతప్పిన కారు.. వేగంగా వెళ్లి బస్సును ఢీకొట్టింది. బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు వేగంగా కారుకు వ్యాపించాయి. కారు, బస్సు మంటల్లో దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరు మంది కాలి బూడిదయ్యారు. బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్పగాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ప్రమాద స్థలానికి వెళ్లారు. అక్కడి పరిస్థితిని సమీక్షించారు. అధికారులను ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ ప్రమాదంలో ఆరు మంది చనిపోయారు. ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. టైర్ పేలటం కారణంగానే ప్రమాదం జరిగింది' అని తెలిపారు. స్థానిక పోలీసులు సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కారు, బస్సు మంటల్లో కాలుతున్న దృశ్యాల తాలూకా వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

### నరెడ్ల నేతృత్వంలో ప్రణవ్ బాబుకు

# పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**- డయాలసిస్ రోగుల అవస్థలకు ఇకపై చెక్**

<u>హుజురాబాద్ ఏప్రిల్ 18</u>
<u>సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి</u>

హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని కమలాపూర్ జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులలో డయాలసిస్ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని... ఈ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహను కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు ఈ డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అధికారిక ఉత్తర్వులు జారీ చేయించిందని.. నియోజకవర్గ సేవా అధ్యక్షులు.. పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన నరెడ్ల వినోద్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న రోగుల సంఖ్య అధికంగా ఉందని.. ముఖ్యంగా జమ్మికుంట కమలాపూర్ ఏరియాలలో ఈ వ్యాధి బారిన బడిన వారు అందుబాటులో డయాలసిస్ సౌకర్యం లేకపోవడం వల్ల వరంగల్ హనుమకొండ కరీంనగర్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతున్నదని... అసలే ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన మధ్య తరగతి ప్రజలు డయాలసిస్ వ్యాధుల బారిన పడి జీవన్మరణ



సమస్యలు ఎదుర్కొంటున్న విషయాన్ని ఈ సందర్భంగా వినోద్ రెడ్డి గుర్తు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా హుజురాబాద్ ప్రాంతంలో నిరుపేద డయాలసిస్ పేషెంట్ సౌకర్యార్థం జమ్మికుంట కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రులలో డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నప్పటికీ ఈ ప్రాంత ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజాప్రతినిధులుగా చలామణి అయిన నేతలు.. ప్రభుత్వపరంగా కీలక బాధ్యతలు చేపట్టిన నేతలు కూడా ఈ విషయంలో కనీసం మానవత్వం చూపకపోవడం ప్రజల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో వారి వ్యవహార శైలిని బట్టి అర్థమవుతున్నదని వినోద్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రస్తుతం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న తమ యువ నాయకుడు.. ప్రణవ్ బాబు శాసనసభ్యుడు కాకపోయినప్పటికీ నిరుపేద కుటుంబాలకు చెందిన వందలాదిమంది డయాలసిస్ వ్యాధితో బాధపడుతూ... ఆర్థిక సమస్యలతో దూర ప్రాంతలకు వెళ్లలేని పరిస్థితులను స్వయంగా తెలుసుకుని కొద్ది రోజుల క్రితం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ బాధ్యులు దామోదర రాజనర్సింహను కలిసి తన నియోజకవర్గ సమస్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడమే కాకుండా స్వయంగా ఒక వినతి పత్రాన్ని కూడా సమర్పించిన విషయాన్ని నరట్ల వినోద్ రెడ్డి తెలిపారు. దీనికి స్పందించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జమ్మికుంట కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రులలో వేరువేరుగా రెండు డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ అధికారికంగా నిన్న ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని తమ నాయకుడు ప్రణవ్ బాబు పత్రికా ముఖంగా విలేకరులకు తెలియజేసిన విషయాన్ని వినోద్ రెడ్డి మరోమారు తెలిపారు. ప్రజా సమస్యల పట్ల తమ నాయకుడికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో ఈ ఒక్క సంఘటనను గమనిస్తే అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ సుహాసిని.. సేవదళ్ మండల శాఖ అధ్యక్షులు శనిగరపు రమేష్.. టౌన్ అధ్యక్షులు మేకల తిరుపతి.. మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధా.. కౌన్సిలర్లు ఖలీద్.. చింత శ్రీనివాస్.. నరేష్.. కొలిపాక శంకర్.. మహమ్మద్ ఆశు.. అలాగే పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు డయాలసిస్ సెంటర్ల మంజూరు కోసం కృషి చేసిన నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని శుక్రవారం సాయంత్రం వినోద్ రెడ్డి వెల్లడించారు.

# పదేండ్లు అధికారంలో ఉండి ప్రజల మధ్య ఎందుకు పోలే?

**- అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశా..**

<u>హైదరాబాద్, సిటీ టైమ్స్</u>

పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. పాదయాత్ర చేస్తానని మాజీ మంత్రి కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన ఎందుకు ప్రజల్లోకి పోలేదని నిలదీశారు. తెలంగాణలో అన్నివర్గాలకు అధికారం రావాలన్నదే తన ధ్యేయమని వ్యాఖ్యానించారు. అందరికీ అధికారమని మాట్లాడుతారని.. దీనిని ఆచరణలోకి తీసుకురావాలని తాను ప్రారంభించాకే తనకు కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి పెట్టబోయే పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ఇచ్చారని తెలిపారు. శుక్రవారం జాగృతి కార్యాలయంలో కవితను పలువురు కలిశారు. ఆమెను కలిసిన వారిలో సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు ఉన్నారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.

**సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తా..**

ప్రతి కష్టాన్ని పాఠంగా భావిస్తూ.. సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తానని కవిత స్పష్టం చేశారు. సర్వోదయ తెలంగాణ తన లక్ష్యమని.. అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మారోజు వీరన్న అనుచరుల మద్దతు ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. తమతో మారోజు వీరన్న అనుచరులు కలవటమంటే ఇక తమను ఆపే శక్తే లేదని పేర్కొన్నారు. ఏదైనా శని ఉంటే.. అది తొలగిపోవడం కోసమే తాను వారణాసి వెళ్లి పూజలు చేశానని ప్రస్తావించారు. తాను పెట్టే పార్టీ సక్సెస్ కావాలని కోరుకున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలు తనను కలిశారని.. పేర్లు మాత్రం తాను బయటకు చెప్పనని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్‌ను ముందుగా టార్గెట్ చేశానని తెలిపారు. తనను ఆ పార్టీ సస్పెండ్ చేసిందని కవిత ప్రస్తావించారు.

**అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశా..**

ప్రజా సమస్యలను పరిష్కరించేది అధికార పార్టీనేనని.. అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశానని కవిత తెలిపారు. ఆయా సమస్యల ఆధారంగా బీఆర్ఎస్‌పైన కూడా మాట్లాడుతానని అన్నారు. పరిగిలో రైతు దీక్షకు మద్దతు ఇచ్చేందుకు వెళ్తున్నానని చెప్పి.. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఆ సమయంలో హరీశ్‌రావు ఫోన్ చేస్తే పోలీసులు ఆయన ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేశారని విమర్శించారు. హరీశ్‌రావు పరిగిదాకా కూడా పోలేదని ఎద్దేవా చేశారు. తాము పరిగి వెళ్లి రైతులకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నామని స్పష్టం చేశారు. పోలీసులు తమను అరెస్టు చేశారని.. రైతులకు మద్దతుగా తాము నిలిచామని తెలిపారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఏ విధంగానైతే పోరాటం చేశామో...అదే విధంగా పరిగిలో కూడా పోరాటం చేశానని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తానని కవిత పేర్కొన్నారు.

# మహిళా బిల్లు ఒక పెద్ద మోసం

**పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి**
**మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పం**
**రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తున్నరు**
**రాజ్యాంగంపై మనువాదం పెత్తనం**

<u>న్యూఢిల్లీ, సిటీ టైమ్స్</u>

బిల్లు ఉద్దేశం, దాని వెనుక ఉన్న వ్యూహాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుబట్టారు. ఇది మహిళలకు మేలు చేసే బిల్లు కాదని, అసలు మహిళా సాధికారతకు దీనికి సంబంధమే లేదని ఆయన తేల్చి చెప్పారు. "మహిళలను అడ్డుపెట్టుకుని కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోంది. ఇది దేశ వ్యతిరేక చర్య . విపక్షాలన్నీ ఏకమై ఈ ప్రయత్నాన్ని అడ్డుకుంటాయి," అని రాహుల్ స్పష్టం చేశారు. బిజెపి తన బలం తగ్గిపోతుందనే భయంతోనే, దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చేందుకు ఈ డీలిమిటేషన్ ప్రక్రియను తెరపైకి తెచ్చిందని ఆయన విమర్శించారు.

ఓబీసీలకు అన్యాయం.. దక్షిణాది రాష్ట్రాలకు శాపం

బిల్లు వెనుక ఉన్న అసలు అజెండా ఓబీసీ సోదర సోదరీమణులకు అధికారం దక్కకుండా చేయడమేనని రాహుల్ ఆరోపించారు. కుల గణన జరగకుండా అడ్డుకోవడమే కాకుండా, రాబోయే 15 ఏళ్ల వరకు వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం లేకుండా చేయాలని కేంద్రం చూస్తోందన్నారు. అంతేకాకుండా, నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. "దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాలరాయాలని చూస్తే మేం చూస్తూ ఊరుకోం. ప్రభుత్వం నిజంగా మహిళల పట్ల చిత్తశుద్ధితో ఉంటే, 2023లో ప్రవేశపెట్టిన పాత బిల్లును వెంటనే తీసుకురావాలి. దానికి మేం ఇప్పుడే మద్దతు ఇస్తాం. ఎటువంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేయండి" అని ఆయన డిమాండ్ చేశారు.

ఇందిరా గాంధీ నేర్పిన పాఠం: 'చీకటిలో ఉండే నిజం'

తన ప్రసంగంలో రాహుల్ గాంధీ తన చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకుంటూ సభను ఉద్వేగానికి గురిచేశారు. తన నాయనమ్మ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ తనకు నేర్పిన ఒక శక్తివంతమైన పాఠాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. "చిన్నప్పుడు నాకు చీకటి అంటే చాలా భయం ఉండేది. ఒకరోజు మా నాన్నమ్మ అది గమనించి నా చేయి పట్టుకుని చీకటిగా ఉన్న తోటలోకి తీసుకెళ్లారు. నన్ను అక్కడ ఒంటరిగా వదిలేసి, వెనక్కి రాకుండా అక్కడే ఉండమన్నారు. అప్పుడు నా భయం వర్ణనాతీతం" అని ఆయన వివరించారు.

కొద్దిసేపటి తర్వాత ఆమె తిరిగి వచ్చి, "రాహుల్.. నువ్వు చీకటికో, అక్కడ ఉండే పాములకో, గబ్బిలాలకో భయపడటం లేదు.. నీ మనసులో ఉండే ఊహలకు భయపడుతున్నావు. నిజం ఎప్పుడూ చీకటిలోనే ఉంటుంది. భయాన్ని ఎదుర్కొని ఆ చీకటిలోకి వెళ్లే ధైర్యం నీకు లేకపోతే, నువ్వు నిజాన్ని తెలుసుకోలేవు" అని చెప్పినట్లు రాహుల్ పేర్కొన్నారు. ఈ పాఠం తన జీవితంలో 'సత్యం శివం సుందరం' అనే తత్వాన్ని అర్థం చేసుకోవడానికి దోహదపడిందని ఆయన వ్యాఖ్యానించారు.

ఇప్పటికే (2023లోనే) మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

"మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోంది. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోంది? విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయి" అని రాహుల్ గాంధీ అన్నారు. "న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదు" అని రాహుల్ ధ్వజమెత్తారు.

రాహుల్ క్షమాపణలు చెప్పాలి..

లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానించడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు.

# మహిళకు నిరాశ!

<u>న్యూఢిల్లీ, సిటీ టైమ్స్</u>

మహిళలకు 2029 నుంచి చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. మహిళా రిజర్వేషన్ చట్టం సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీని ఎన్డీఏ సాధించలేకపోవడంతో బిల్లు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఈ క్రమంలో మిగతా రెండు బిల్లులు.. డీలిమిటేషన్ బిల్లు 2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు 2026లను వెనక్కి తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు.

2029 సార్వత్రిక ఎన్నికల ముందు మహిళా రిజర్వేషన్ బిల్లుతో సహా లోక్‌సభ సీట్లను పెంచాలనే బీజేపీ కలకు బ్రేక్ పడింది. లోక్‌సభలో శుక్రవారం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. దీంతో మహిళా బిల్లుతో సహా మరో బిల్లును కేంద్రం ఉపసంహరించుకుంది. 2/3 వంతు మద్దతును ఎన్డీయే ప్రభుత్వం కూడగట్టలేకపోయింది. బయట నుంచి చూస్తే ఇది బీజేపీకి ఘోర పరాజయంగా కనిపించవచ్చు, కానీ రాజకీయంగా ఇది బీజేపీకి విజయమే అని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ మొత్తం ఎపిసోడ్‌లో "ఓడిపోయి బీజేపీ గెలిచింది. గెలిచి కాంగ్రెస్ ఓడిపోయింది" అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. లోక్‌సభలో బిల్లుకు వ్యతిరేకంగా ఓట్లు పడిన తర్వాత, కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ.. ఒక చారిత్రాత్మక బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని విమర్శించారు. మహిళా బిల్లును అడ్డుకున్నారని మండిపడ్డారు. అయితే, తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

బీజేపీకి సంఖ్యా బలం లేదని ముందే తెలుసు. కానీ ప్రతిపక్షాల నుంచి మద్దతు వస్తుందని ఊహించారు. ఒక వేళ ఓడిపోతే ప్లాన్‌బికి కూడా బీజేపీ సిద్ధంగా ఉంది. ఇప్పుడు గెలిచినా, ఓడినా క్రెడిట్ మొత్తం బీజేపీ ఖాతాలోకే వెళ్లినట్లయింది. "మహిళా రిజర్వేషన్లకు ప్రతిపక్షాలు, కాంగ్రెస్ వ్యతిరేకం" అని బీజేపీ ఒక రాజకీయ నినాదాన్ని సృష్టించబోతోంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల ముందు ఇది ఎంతో కొంత ప్రభావం చూపించే అంశంగా మారింది. గురువారం లోక్‌సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఈ బిల్లును వ్యతిరేకించే వారిని దేశంలో మహిళలు క్షమించరని చెప్పారు.

ఇక ఇప్పటి నుంచి ప్రతిపక్షాలను ముఖ్యంగా కాంగ్రెస్‌పై బీజేపీ విరుచుకుపడుతుంది. కాంగ్రెస్, ఇండీ కూటమి బిల్లుకు వ్యతిరేకమనే ఒక వాదనను ప్రజల్లోకి తీసుకెళ్తుంది. 2010లో మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించి సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీలు రాజకీయంగా కొంత కాలం దెబ్బతిన్నాయి. 2010లో అప్పటి మన్మోహన్ సింగ్ సర్కార్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును తీసుకువచ్చింది. ఎస్పీ అధినేత ములాయం సింగ్ యాదవ్, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్‌లు వ్యతిరేకించారు.

ప్రతిపక్షాలు బీజేపీ ప్రవేశపెడుతున్న బిల్లులు రాజ్యాంగ వ్యతిరేకమని, దేశ రాజకీయ స్వరూపాన్ని మార్చే కుట్ర అని రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాదిస్తున్నారు. వీటన్నింటిని పక్కన పెట్టి బీజేపీ మాత్రం కాంగ్రెస్ మహిళా వ్యతిరేకమనే నేరెటివ్‌ను తయారు చేస్తుంది. మొత్తానికి బీజేపీ బిల్లుల విషయంలో ఓడిపోయినప్పటికీ, రాజకీయ వ్యూహాల్లో మాత్రం గెలిచిందని చెబుతున్నారు.

**బిల్లు ఎందుకు ఆమోదం పొందలేకపోయింది?**

రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలో హాజరై ఓటు వేసిన సభ్యులలో మూడింట రెండు వంతుల మంది మద్దతు అవసరం. ఓటింగ్ సమయంలో, 298 మంది బిల్లుకు అనుకూలంగా ఓటు వేయగా, 230 మంది వ్యతిరేకించారు. ఈ సంఖ్య అవసరమైన మెజారిటీకి తక్కువగా ఉన్నందున, బిల్లు ఆమోదం పొందలేదు. లోక్‌సభలో అధికార ఎన్డీఏకు తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో, దానికి ఇతర పార్టీల మద్దతు లేదా కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉండటం అవసరమైంది, కానీ అది సాధ్యపడలేదు.

**మిగిలిన రెండు బిల్లులకు ఏమైంది?**

ఈ బిల్లుతో పాటు డీలిమిటేషన్ బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు అనే మరో రెండు బిల్లులు కూడా ఉన్నాయి. ఢిల్లీ, పుదుచ్చేరి, జమ్మూ కాశ్మీర్ వంటి కేంద్రపాలిత ప్రాంతాలలో మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఈ బిల్లులలో ఒకటి అవసరం. అయితే, ప్రధాన రాజ్యాంగ సవరణ బిల్లు విఫలమవడం వల్ల, ప్రభుత్వం ఈ రెండు బిల్లులను ముందుకు తీసుకెళ్లలేదు.




# తమన్నా పిటిషన్.. కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు

'పవర్ సోప్స్' కంపెనీపై నటి తమన్నా దాఖలు చేసిన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. తన ఆరోపణలకు సంబంధించి నటి తగిన సాక్ష్యాలు చూపలేకపోవడంతో పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. బ్రాండ్ ప్రమోషన్స్‌కు సంబంధించి తమన్నా, పవర్ సోప్స్ కంపెనీ మధ్య 2008లో ఒప్పందం కుదిరింది. 2009 అక్టోబరు వరకూ తమన్నా ఫొటోలతో పవర్ సోప్స్ ప్రచారం చేసుకోవడం అగ్రిమెంట్. అయితే ఒప్పందం గడువు ముగిసినప్పటికీ 2010- 2011 మధ్య సదరు సంస్థ తన ఇమేజ్‌లను అనధికారికంగా వినియోగించుకుందని తమన్నా ఆరోపించారు. ఇందుకుగానూ సంస్థ నుంచి రూ.కోటి నష్టపరిహారం డిమాండ్ చేస్తూ.. ఆ కంపెనీ తన ఫొటోలు వాడకుండా చేయాలంటూ తమన్నా ఇటీవల కోర్టును ఆశ్రయించారు. ఏకసభ్య ధర్మాసనం తీర్పును సవాలు చేస్తూ మరో పిటిషన్ వేశారు. సింగిల్ జడ్జి తీర్పును సమర్థిస్తూ పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం కొట్టివేసింది.

# అల్లు అర్జున్ 'రాకా'లో షారుక్?

పతాక స్థాయిలో అంచనాలున్న భారతీయ చిత్రాల్లో 'రాకా' ఒకటి. 'పుష్ప' సినిమాలతో దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని అలరించిన అల్లు అర్జున్ కథానాయకుడిగా - అట్లీ దర్శకత్వంలో రూపుదిద్దుకొంటున్న చిత్రమిది. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్ ఇటీవలే విడుదలై అందరి దృష్టినీ ఆకర్షించింది. అల్లు అర్జున్ సరికొత్త అవతారంలో కనిపించి సినిమాపైన మరింత ఆసక్తిని రేకెత్తించారు. ముంబయిలోనే ఎక్కువగా చిత్రీకరణ చేసుకొంటున్న ఈ సినిమాలో బాలీవుడ్ అగ్ర తార షారుక్‌ఖాన్ అతిథి పాత్రలో నటిస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది. దర్శకుడు అట్లీ - కథానాయకుడు షారుక్ మధ్య మంచి సంబంధాలున్నాయి. ఈ ఇద్దరూ కలిసి ఇదివరకు 'జవాన్' చిత్రం చేశారు. ఆ అనుబంధం దృష్ట్యా షారుక్ అతిథి పాత్ర ప్రచారానికి బలం చేకూరుతోంది. ఇందులో కథానాయికగా దీపికా పదుకొణె నటిస్తున్నారు. ఆమెతోపాటు రష్మిక, జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్ పేర్లు కూడా వినిపిస్తున్నప్పటికీ, అధికారికంగా మాత్రం ఇంకా చిత్రబృందం వెల్లడించలేదు. ఇందులో ప్రధాన పాత్రల్లో ఎవరు? అతిథి పాత్రల్లో ఎవరనే విషయంపై స్పష్టత రావడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలోని లుక్ కోసం అల్లు అర్జున్ రోజూ 3, 4 గంటలు సమయం వెచ్చిస్తున్నారని సినీవర్గాలు చెప్పాయి.





# అంతా మార్చే సిన ఒక రోజు

ఒకే ఫ్లోర్‌లో.. ఒకే ఆఫీసులో పనిచేసే ఉద్యోగులం మనమిద్దరం. మీరా బహుశా నేను నీకు తెలియకపోవచ్చు.. నేను అంత సులభంగా నీకు కనిపించననీ తెలుసు.. నీలాంటి ఏంజెల్‌తో మాట్లాడడానికి కూడా నేను అర్హుణ్ని కానంటూ ప్రేమించిన అమ్మాయిని చూస్తూనే తనలో తానే మదన పడిపోతున్నాడో ప్రియుడు. కానీ, ఆ మీరానే.. జ్ఞాపకశక్తిని కోల్పోయే అరుదైన వ్యాధితో బాధపడుతుందని తెలుసుకున్నాక ఏం చేశాడు? ఆమె తనని మర్చిపోతుందని తెలిసి కూడా ప్రేమించాడా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానం కావాలంటే 'ఏక్‌దిన్' సినిమా చూడాల్సిందే. బాలీవుడ్ అగ్రహీరో ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్, సాయి పల్లవి జంటగా నటించిన చిత్రమిది. సునీల్ పాండే దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఆమిర్ ఖాన్, మన్సూర్ ఖాన్, అపర్ణ పురోహిత్ సంయుక్తంగా నిర్మించారు.

తెలుగులో 'ఒక రోజు' టైటిల్‌తో ఈ సినిమా మే 1న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా చిత్రబృందం.. 'అంతా మార్చేసిన ఒకరోజు' అనే క్యాప్షన్‌తో ఈ సినిమా రెండవ ట్రైలర్‌ని ఆవిష్కరించింది. 'ఆమె తన జ్ఞాపకాలను తిరిగి పొందాక.. ఈరోజుని శాశ్వతంగా మర్చిపోతుంది', 'ఇదంతా ఒక్కరోజు కోసమేనా..?', 'కొన్నిసార్లు ఒక్కరోజు చాలు' లాంటి సంభాషణలు, జపాన్‌లో హీరోహీరోయిన్ల మధ్య సాగే భావోద్వేగాలు, అర్జిత్ సింగ్ నేపథ్యగానంతో ఈ ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో మీరా పాత్రలో అలరించనుంది సాయి పల్లవి.

# తస్సాదియ్యా.. తగ్గేదే లేదు హొయ్యా



'మా ఇంటి బంగారం' చిత్రంతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది నటి సమంత. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాని నందినీ రెడ్డి తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఇది వచ్చే నెల 15న విడుదల కానున్న నేపథ్యంలో గురువారం ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు. "తస్సాదియ్యా.. తగ్గేదే లేదు హొయ్యా.. అమ్మాయి అన్నాక ఆ మాత్రం ఉండాలే" అంటూ సాగిన ఈ పెళ్లి పాటకు సంతోష్ నారాయణన్ స్వరాలు సమకూర్చగా.. రెహమాన్ సాహిత్యమందించారు. చిన్మయి శ్రీపాద, పుణ్య సెల్వ ఆలపించారు. ఈ పాటలో సమంత కనిపించిన తీరు.. వేసిన హుషారైన స్టెప్పులు ఆకర్షణగా నిలిచాయి. "ఇది చిన్న.. పెద్ద తేడా లేకుండా కుటుంబమంతా కలిసి చూసే చిత్రంగా ముస్తాబైంద"ని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాని ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు కలిసి నిర్మించారు.

# రెండు కళ్లు సరిపోతలే.. నువ్వు తప్ప కనిపిస్తలే!

'లెనిన్'గా బాక్సాఫీస్ బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు అఖిల్ అక్కినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ చిత్రాన్ని మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కించారు. అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మాతలు. ఈ సినిమా జూన్ 26న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం ఈ చిత్ర రెండో గీతాన్ని విడుదల చేశారు. "రెండు కళ్లు సరిపోతలే.. రెప్ప మూయాలనిపిస్తలే.. నువ్వు తప్ప కనిపిస్తలే" అంటూ సాగిన ఈ పాటకు తమన్ స్వరాలు సమకూర్చడమే గాక శ్రీకృష్ణతో కలిసి ఆలపించారు. భాస్కరభట్ల సాహిత్యమందించారు. ఈ పాటలో అఖిల్ - భాగ్యశ్రీ వేసిన హుషారైన స్టెప్పులు, వాళ్లిద్దరి కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచాయి. ఇది భావోద్వేగాలు నిండిన కథతో.. ప్రేక్షకులకు మంచి సినిమాటిక్ అనుభూతిని అందించే ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైనట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: లియోన్ బ్రిట్టో.



# అది దీపిక సంపాదించుకున్న స్థాయి



ఇండస్ట్రీలో వర్కింగ్ అవర్స్‌పై అనేక మంది నటీనటులు తమ స్పందన తెలియజేసిన సంగతి తెలిసిందే. ఈ చర్చ ఇంకా కొనసాగుతూనే ఉంది. పని గంటల విషయంలో అభిప్రాయ భేదాలు రావడంతో అగ్ర కథానాయిక దీపిక పదుకొణె భారీ ప్రాజెక్ట్‌లు సైతం వదులుకున్నారు. తాజాగా ఈ విషయమై నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ స్పందించారు. దీపికకు మద్దతుగా నిలబడ్డారు. 8 గంటలు మాత్రమే పనిచేస్తానని దీపిక చెప్పడం సబబేన్నారు. ఎంతో కష్టపడి ఆమె ఈ స్థాయికి వచ్చారని, నటించే విషయంలో తనకంటూ నిర్ణయం తీసుకునే హక్కు ఉందన్నారు. పైగా ఇప్పడామె ఓ బిడ్డకు తల్లి కూడా అని ఎంపీ కంగనా రనౌత్ అన్నారు. "వర్కింగ్ అవర్స్ విషయంలో వివాదం సృష్టించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే బాలీవుడ్‌లో ప్రస్తుతం దీపిక పదుకొణె స్థానం ఆమె ఎంతో కష్టపడి సంపాదించుకున్నది. పైగా ఇప్పడామె ఓ బిడ్డకు తల్లి. అగ్ర కథానాయిక. ఒకవేళ ఆమె 8 గంటలు మాత్రమే పని చేస్తానని అంటే కచ్చితంగా ఆ నిర్ణయం తీసుకున్న హక్కు తనకి ఉంది. గతంలో నేను దీపికను కలిసినప్పుడు తాను ఇంతియాజ్ అలీ సినిమా కోసం 12 గంటల పాటు పనిచేస్తున్నట్లు చెప్పింది. అప్పుడు నేను కేవలం 10 గంటలు మాత్రమే పనిచేస్తానని చెప్పా. అప్పట్లో మేము సినిమా కోసం ఎన్ని గంటలైనా పనిచేసేవాళ్లం. చాలా ఉత్సుకతతో ఉండేవాళ్లం. ఏదైనా చేయడానికి రెడీ అనే వాళ్లం. అందుకే మేము సక్సెస్ అయ్యాం"

# 11 ఏండ్ల తర్వాత..

అగ్ర కథానాయిక త్రిష సొంత గొంతుతో డబ్బింగ్ చెప్పడం చాలా అరుదు. తన మాతృభాష తమిళంలో సైతం ఓ ఐదు చిత్రాలకు మాత్రమే సొంతంగా డబ్బింగ్ చెప్పింది. ఇక తెలుగులో ఈ భామ పూర్తిగా డబ్బింగ్ ఆర్టిస్టులపైనే ఆధారపడుతుంది. తాజా సమాచారం ప్రకారం దాదాపు 11 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత త్రిష తమిళంలో సొంత గొంతును వినిపించబోతున్నది. సూర్య 'కరుప్పు' సినిమాలో త్రిష కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ఆమె తన పాత్రకు స్వయంగా డబ్బింగ్ చెప్పకోబోతున్నదట. పాత్రలో సహజత్వం కనిపించాలంటే ఓన్ డబ్బింగ్ అవసరమని దర్శకుడు ఆర్‌జే బాలాజీ సూచన మేరకు త్రిష ఈ నిర్ణయం తీసుకుందని తెలిసింది.

Printed, Published and Owned by **B.PRAMOD KUMAR**, B258, Phase1, Vanasthalipuram, Hyderabad 70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor : **N.Ramakrishna Reddy**, email: citytimestd@gmail.com, **RNI: APTEL/2001/5896**